**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 216 శనివారం, మార్చి 8, 2025 ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# మాది టీ20 మోడల్

- గుజరాత్ మోడల్ కాలం చెల్లిన టెస్ట్ మ్యాచ్ మోడల్..
- ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు
- గుజరాత్ మినహా ఏ రాష్ట్రానికి కూడా మోదీ సహకరించడం లేదు
- పెట్టుబడులు ఏమొచ్చినా గుజరాత్‌కే వెళ్లాలంటున్నారు
- మోదీతో వ్యక్తిగత విభేదాల్లేవు.. ఆయన విధానాలతోనే విభేదిస్తున్నా..
- హైదరాబాద్ అభివృద్ధి 450 ఏళ్ల క్రితమే మొదలైంది
- ప్రజాస్వామ్యయుతంగా ఉండటమే కాంగ్రెస్ పార్టీ బలహీనత
- దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించి ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ ప్రయత్నం
- ఇక్కడ అధికారం లేనందునే నియోజకవర్గాల పునర్విభజన ప్రయత్నం
- అహ్మదాబాద్ కంటే హైదరాబాద్ తక్కువేం కాదు.. ఒలింపిక్స్ నిర్వహణకు అవకాశం ఇవ్వాలని డిమాండ్



న్యూఢిల్లీ: ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రానిది టీ%-%20 మోడల్, దేశానికి రోల్‌మోడల్ అని.. గుజరాత్ మోడల్ కాలం చెల్లిన టెస్ట్ మ్యాచ్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గుజరాత్ మోడల్‌లో ఏ విధమైన సంక్షేమం లేదని, ఏమైనా అభివృద్ధి ఉందనుకుంటే అది మోదీ సీఎంగా ఉన్నప్పుడు ప్రయత్నించినదేనని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి అయిన తర్వాత కూడా మోదీ గుజరాత్ కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఏదైనా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే సహకరించడం లేదని.. గుజరాత్‌కు వెళ్లి పెట్టుబడులు పెట్టా లని చెబుతున్నారని విమర్శించారు. మోదీ ప్రధాని అయి ఉండీ ఇదేం పద్ధతని ప్రశ్నించారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు అంశాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. వివరాలు ఆయన మాటల్లోనే.. “గుజరాత్ మోడల్‌కు, తెలంగాణ మోడల్‌కు మధ్య ఎంతో తేడా ఉంది. మాది అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన నమూనా. తెలంగాణ నమూనాతో ఎవరూ పోటీపడలేరు. అహ్మదాబాద్, హైదరాబాద్‌లోని మౌలిక వసతులను పోల్చిచూడాలి. హైదరాబాద్‌తో పోటీపడేలా ఔటర్ రింగు రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం అహ్మదాబాద్‌కు ఉన్నాయా? గుజరాత్‌లో ఫార్మా, ఐటీ పెట్టుబడులు ఉన్నాయా? గుజరాత్‌లో ఏం ఉంది? హైదరాబాద్ ఇప్పుడు అహ్మదాబాద్, ముంబై, బెంగళూరు, ఢిల్లీ నగరాలతో పోటీపడట్లేదు. మేం న్యూయార్క్, సియోల్, టోక్యోలతో పోటీపడాలనుకుంటున్నాం.

**చార్మినార్, గోల్కొండ కోట చంద్రబాబు కట్టారా?**

హైదరాబాద్ అభివృద్ధి ఇప్పుడు ప్రారంభమైంది కాదు. 450 ఏళ్లకుపైగా చరిత్ర ఉన్న నగరం. కులీకుతుబ్ షా నుంచి ప్రారంభమై నిజాం సర్కార్, తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం, స్వాతంత్ర్యం తర్వాత మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి.. అలా ఇప్పుడు నేను అభివృద్ధి చేస్తున్నా. చార్మినార్, గోల్కొండ కోట చంద్రబాబు ఏమైనా కట్టారా? హైదరాబాద్‌లో ప్రముఖ కట్టడాలన్నీ 450 ఏళ్ల కింద ప్రారంభమయ్యాయి. ప్రభుత్వాలు మారినా సీఎంలు మారినా అభివృద్ధి కొనసాగింది.

**బీసీలకు బీజేపీ అన్యాయం**

జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీల లెక్కలు తీస్తున్నప్పుడు బీసీల లెక్కలు ఎందుకు చేయకూడదు. అందుకే జనగణనలో కులగణన కూడా చేపట్టాలని శాసనసభలో తీర్మానం

(మిగతా 2వ పేజీలో)



# ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం

- ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ ప్రతిపాదనలకు ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ
- పవన్, లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు
- పంచాయతీ రాజ్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ మంత్రివర్గ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర శాఖల మంం(త్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కీలక బిల్లులు, ప్రతిపాదనల గురించి ఈ కేబినెట్ భేటీలో చర్చించారు. ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం లభించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. వైద్య ఆరోగ్య శాఖలో ప్రతిపాదనలకు కూడా కేబినెట్ పచ్చజెండా ఊపింది. 372 సివిల్ సర్జన్ పోస్టులు భర్తీ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతిపాదించగా... మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇక, మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 దుకాణాలు కేటాయించాలన్న నిర్ణయానికి కూడా ఆమోదం లభించింది. కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుకు కూడా మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



## బకాయిల కోసం సచివాలయం చుట్టూ తిరగొద్దు: ఉద్యోగుల జేపీసీతో భట్టి

- ఉద్యోగుల జేపీసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం
- తమ డిమాండ్లను భట్టి ముందుంచిన జేపీసీ ప్రతినిధులు
- 8 వేల కోట్ల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని భట్టి హామీ
- ఏప్రిల్ నుంచి నెలకు రూ.600 కోట్లు చెల్లిస్తామని వెల్లడి



## మంత్రి లోకేశ్ సమక్షంలో వాద్వానీ ఫౌండేషన్‌తో ఏపీ ప్రభుత్వ అవగాహన ఒప్పందం

- ఎంవోయూపై సంతకాలు చేసిన వాద్వానీ గ్రూప్ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు
- పాలనా సామర్థ్యం, పౌర సేవలు మెరుగుపడతాయన్న లోకేశ్
- డిజిటల్ నైపుణ్యాలతో కూడిన శ్రామికశక్తి ఏర్పడుతుందని వెల్లడి

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారు: కేసీఆర్

- ఎర్రవెల్లి ఫాం హౌస్ లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం
- ఏప్రిల్ 27కి బీఆర్ఎస్ పుట్టి 25 ఏళ్లు
- వరంగల్ లో లక్ష మందితో సభ నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయం





బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేడు ఎర్రవెల్లి ఫాంహౌస్ లో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. వారికి భవిష్యత్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజలు ఇవాళ కష్టాల్లో ఉన్నారని, కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోయి గోసపడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం ఏంటో ప్రజలకు అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్... తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న

(మిగతా 2వ పేజీలో)

# 18 లేదా 19న బడ్జెట్

- 12 నుంచి బడ్జెట్ సమావేశాలు.. నోటిఫికేషన్ విడుదల చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదించే అవకాశం
- 27 వరకు సమావేశాలు కొనసాగే సూచనలు





## పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి?: బండి సంజయ్

- ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదని, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచడం లేదని విమర్శ
- డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు 25 శాతానికి పైగా వేతనాలు తగ్గించారని ఆగ్రహం
- కాంగ్రెస్ ప్రభుత్వం మతిలేని చర్యలకు పాల్పడుతోందన్న బండి సంజయ్

## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు... రంగంలోకి కేరళ డాగ్ స్క్వాడ్

- ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- పైకప్పు కూలి 8 మంది చిక్కుకుపోయిన వైనం
- 14 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్



# మాది టీ20 మోడల్

చేశాం. బీసీలకు బీజేపీ అన్యాయం చేసింది. గతంలో ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చింది. ఇప్పుడు ఓబీసీలకు ఇవ్వాలనుకుంటున్నాం.

**బీజేపీ అనుబంధ సంస్థలుగా ఈడీ, సీబీఐ, ఐటీ...**

కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంస్థలుగా యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెస్‌లు ఉంటే.. బీజేపీకి అనుబంధ సంస్థలుగా ఈడీ, సీబీఐ, ఐటీలు పనిచేస్తున్నాయి. ప్రజాస్వామ్యయుతంగా, ఉదారంగా ఉండటమే కాంగ్రెస్ పార్టీ బలహీనత. అయినా పార్టీ వేరు, ప్రభుత్వం వేరు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ముఖ్యమంత్రిగా నేను ప్రధాన మంత్రిని గౌరవిస్తా.. అదే సమయంలో పార్టీ వేదికపై పార్టీ విషయాలు మాట్లాడుతా. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీకి అదానీ రూ.వంద కోట్లు ఆఫర్ చేస్తే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించలేదు. రాష్ట్రంలోని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకించాయి. మేం ప్రజల కోసం రూ. 100 కోట్లు తేవాలనుకున్నాం. బీజేపీ అదానీ నుంచి తీసుకున్న బాండ్లను ఎందుకు వెనక్కి ఇవ్వలేదో చెప్పాలి?..” అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

**మోదీతో విభేదాల్లేవు.. ఆయన విధానాలతోనే..**

అభివృద్ధి విషయంలో ఎవరిపైనా పక్షపాతం చూపవద్దనే నేను కోరుతున్నాను. ప్రధాని మోదీ గిఫ్ట్ సిటీని గుజరాత్‌కు తీసుకెళ్లారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఎందుకు ఆ అవకాశం ఇవ్వలేదు? ప్రధాని మోదీతో నాకు వ్యక్తిగతంగా ఎటువంటి విభేదాలు లేవు. నేను మోదీ విధానాలతో విభేదిస్తున్నాను. దేశానికి ప్రధానిగా ఉన్నందున మోదీకి గౌరవం ఇవ్వాలి. ఆయనను కలసి తెలంగాణకు కావల్సినవి అడగడం నా హక్కు, నా బాధ్యత.

**ఆదాయంతో అన్నీ చేయగలమనుకున్నా..**

అందరిలాగే 2023లో అధికారంలోకి వచ్చే వరకు కూడా నేను రాష్ట్రానికి రూ. 3.75 లక్షల కోట్లు మాత్రమే అప్పు ఉందని అనుకున్నాను. వచ్చే ఆదాయంతో అన్నీ చేయగలమనుకున్నాను. సీఎం కుర్చీలో కూర్చున్న తర్వాత తెలంగాణకు రూ. 7 లక్షల కోట్లు అప్పు ఉందన్న అసలు విషయం బయటపడింది. కేసీఆర్ పదేళ్ల కాలంలోనే రూ. 6 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసి వెళ్లారు.

**దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించేందుకు బీజేపీ ప్రయత్నం**

ఒకే దేశం– ఒకే ఎన్నిక, నియోజకవర్గాల పునర్విభజన, ఇతర అంశాలపైన మాత్రమే గాకుండా గ్యారంటీలపై, మూలధన వ్యయంపై చర్చ జరగాలి. దక్షిణాదిలో బీజేపీకి అధికారం, ప్రాతినిధ్యం లేనందునే ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది. ఇందుకోసం నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని ఎంచుకుంది. దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది. కుటుంబ నియంత్రణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిస్తే దక్షిణాది రాష్ట్రాలు అమలు చేసినందుకు ఇప్పుడు మాపై ప్రతీకారం తీర్చుకుంటారా? కొత్త కొత్త మార్గాల ద్వారా దక్షిణాదిని ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తోంది. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే కుటుంబ



నియంత్రణ విధానానికి ముందటి 1971 లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలి. లేకుంటే కేవలం బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలే ఎక్కువగా లబ్ధిపొందుతాయి. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలే కాకుండా పంజాబ్ సహా ఉత్తరాది రాష్ట్రాలు కలసి రావాలి.

**హైదరాబాద్‌కు ‘ఒలంపిక్స్’ చాన్స్ ఇవ్వాలి..**

ఒలంపిక్స్ నిర్వహించేందుకు అహ్మదాబాద్ కన్నా వంద రెట్లు ఎక్కువగా హైదరాబాద్‌లో వసతులున్నాయి. అహ్మదాబాద్, హైదరాబాద్‌లలో ఏమేం వసతులు ఉన్నాయో తేల్చాలి. ఒలింపిక్స్ గేమ్స్ నిర్వహణలో హైదరాబాద్‌కు అవకాశం ఇవ్వాలి. ప్రపంచ సుందరి పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నప్పుడు ఒలంపిక్స్ ఎందుకు జరగకూడదు? అహ్మదాబాద్‌కు నరేంద్ర మోదీ బ్రాండ్ అంబాసిడర్.. రాబోయే రోజుల్లో హైదరాబాద్ బ్రాండ్‌ను నేను ఎక్కడికి తీసుకెళతారో చూడండి.

# 18 లేదా 19న రాష్ట్ర బడ్జెట్

**12 నుంచి బడ్జెట్ సమావేశాలు.. నోటిఫికేషన్ విడుదల చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదించే అవకాశం**

**27 వరకు సమావేశాలు కొనసాగే సూచనలు**




హైదరాబాద్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 12వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. శాసనసభ, శాసన మండలి 12న ఉదయం 11 గంటలకు సమావేశం అవుతాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేశారు. 12న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండగా, బీఏసీలో చర్చ అనంతరం సభా నిర్వహణ తేదీలను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయించనున్నారు. రెండు కీలక బిల్లులు ఈసారే..: బడ్జెట్ సమావేశాల్లో తొలిరోజు 12వ తేదీన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారని అసెంబ్లీ వర్గాలు తెలిపాయి. అనంతరం సభ వాయిదా పడనుంది. తర్వాత రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సీఎం రేవంత్ రెడ్డి సభలో ప్రవేశపెట్టనున్నారు. దీనిపై చర్చ జరిగిన అనంతరం తీర్మానాన్ని ఆమోదించనున్నారు. ఆ తర్వాత హోలీ, ఆదివారం సెలవులు ఉండటంతో సోమవారం మళ్లీ సభ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అదే రోజు ఎస్సీ వర్గీకరణ బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లుపై చర్చ అనంతరం ఆమోదించి, బీసీల రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీ ముందుకు తేనున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందిన అనంతరం ఈ నెల 18 లేదా 19 తేదీల్లో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెడతారని అసెంబ్లీ వర్గాలు వెల్లడించాయి. బడ్జెట్, శాఖలవారీ పద్దులపై చర్చ అనంతరం 27న ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ఉగాది, రంజాన్ పర్వదినాల నేపథ్యంలో 27వ తేదీతో సమావేశాలు ముగిస్తారని అధికారులు చెబుతున్నారు.

# మంత్రి లోకేశ్ సమక్షంలో... వాద్వానీ ఫౌండేషన్ తో ఏపీ ప్రభుత్వ అవగాహన ఒప్పందం

**ఎంవోయూపై సంతకాలు చేసిన వాద్వానీ గ్రూప్ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు**

**పాలనా సామర్థ్యం, పౌర సేవలు మెరుగుపడతాయన్న లోకేశ్**

**డిజిటల్ నైపుణ్యాలతో కూడిన శ్రామికశక్తి ఏర్పడుతుందని వెల్లడి**




పరిపాలనలో ఎమర్జింగ్ టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో వేగం సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వాద్వానీ ఫౌండేషన్ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో కృత్రిమ మేధ ఆధారిత సర్వీస్ డెలివరీ ట్రాన్స్ ఫార్మేషన్, పాలసీ మేకింగ్, కెపాసిటీ బిల్డింగ్ ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), జనరేటివ్ ఏఐ, డ్రోన్లు, ఇతర అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలు వివిధ ప్రభుత్వ విధుల్లో సమర్థవంతంగా వినియోగానికి ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఏపీ ప్రభుత్వం తరపున ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, వాద్వానీ ఫౌండేషన్ తరపున వాద్వానీ సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ (డబ్ల్యుజిడిటి) సీఈవో ప్రకాశ్ కుమార్ లు ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఏఐ వినియోగం ద్వారా పౌరసేవలు, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందని తెలిపారు. ఏఐ ఆధారిత పాలసీ ఫ్రేమ్ వర్క్ ను నిర్మించడానికి, సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి, అధునాతన డిజిటల్ నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తిని నిర్మించడానికి వాద్వానీ ఫౌండేషన్ సహకరిస్తుందని లోకేశ్ చెప్పారు. వాద్వానీ ఫౌండేషన్ డబ్ల్యుజీడీటీ సీఈవో ప్రకాశ్ కుమార్ మాట్లాడుతూ... పాలనా పరివర్తనలో ఒక మార్గదర్శక దశను ఏఐ వినియోగంతో రూపొందించడమే ఈ ఒప్పందం లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులను నైపుణ్యవంతం చేసి, తద్వారా పౌరసేవలను మెరుగుపర్చేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. డ్రైవింగ్ సర్వీస్ డెలివరీ ట్రాన్స్ ఫార్మేషన్ – పాలనా ఫలితాలను మెరుగుపరచడానికి, సేవా సామర్థ్యాన్ని పెంచడం, డిజిటల్ అంతరాన్ని భర్తీచేయడానికి ఇప్పటికే ఉన్న అప్లికేషన్ లలో AIని ఇంటిగ్రేట్ చేయడం. పాలసీల రూపకల్పనలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం – డేటా విశ్లేషణ ద్వారా ఉత్పన్నమయ్యే లోతైన అంతర్దృష్టి విధాన నిర్ణయాలను మెరుగుపర్చి తద్వారా పాలనలో సులభతర విధానాలను అమలుచేయడం. ప్రోగ్రామ్ లు, స్కీమ్ ల సమీక్ష – ప్రస్తుతమున్న ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను ఆప్టిమైజ్ చేయడానికి AI, డిజిటల్ పరిష్కారాలను వర్తింపజేయడం... వాటిని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా పౌర కేంద్రీకృతంగా మార్చడం.

# ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు జై కొట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారు: కేసీఆర్



రాజకీయ అస్తిత్వ పార్టీ అని స్పష్టం చేశారు. నేడు బీఆర్ఎస్ తోనే తమకు రక్షణ అని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ఇక, ఏప్రిల్ 27కి బీఆర్ఎస్ పార్టీ పుట్టి పాతికేళ్లు కావొస్తుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లాలో లక్ష మందితో సభ నిర్వహిద్దామని అన్నారు. త్వరలోనే సభా వేదిక స్థలాన్ని నిర్ణయిస్తామని చెప్పారు. కాగా, బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో యావత్ తెలంగాణ సమాజానికి భాగస్వామ్యం ఉందని కేసీఆర్ అన్నారు. వరంగల్ సభ అనంతరం పార్టీని క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేసి, కొత్త కమిటీలను నియమిస్తామని వివరించారు. పార్టీలో యువత, మహిళల ప్రాతినిధ్యం పెంచుతామని పేర్కొన్నారు.

## బకాయిల కోసం సచివాలయం చుట్టూ తిరగొద్దు: ఉద్యోగుల జేఏసీతో భట్టి విక్రమార్క

**ఉద్యోగుల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం**

**తమ డిమాండ్లను భట్టి ముందుంచిన ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు**

**రూ.8 వేల కోట్ల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని భట్టి హామీ**

**ఏప్రిల్ నుంచి నెలకు రూ.600 కోట్లు చెల్లిస్తామని వెల్లడి**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు ఉద్యోగుల జేఏసీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు పలు డిమాండ్లను వినిపించారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్ డీఏలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ... పెండింగ్ బిల్లుల కోసం సచివాలయం చుట్టూ తిరగొద్దని ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగులకు బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రూ. 8 వేల కోట్ల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ మాసం నుంచి ప్రతి నెలా రూ. 600 కోట్లు చెల్లిస్తామని చెప్పారు.

## పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి?: బండి సంజయ్ ప్రశ్న

**ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదని,**

**ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచడం లేదని విమర్శ**

**డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు 25 శాతానికి పైగా వేతనాలు తగ్గించారని ఆగ్రహం**

**కాంగ్రెస్ ప్రభుత్వం మతిలేని చర్యలకు పాల్పడుతోందన్న బండి సంజయ్**

పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి ముఖ్యమంత్రి గారూ? అంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదని, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచడం లేదని విమర్శించారు. డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు 25 శాతానికి పైగా వేతనాలు తగ్గించడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మతిలేని చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలను నాలుగేళ్లుగా ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా తీరు మారదా? అని ప్రశ్నించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి తక్షణమే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.



## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు... రంగంలోకి కేరళ డాగ్ స్క్వాడ్

నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ 14వ కిలోమీటరు వద్ద ప్రమాదం జరిగి రెండు వారాలు గడుస్తున్నప్పటికీ, గల్లంతైన వారి ఆచూకీ ఇప్పటిదాకా తెలియరాలేదు. 14 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో 8 మంది చిక్కుకుపోగా, వారు బతికుంటారన్న ఆశలు ఎప్పుడో ఆవిరయ్యాయి. వారి మృతదేహాలను వెలికితీసేందుకే వందలమందితో కూడిన సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. తాజాగా, కడావర్ డాగ్ స్క్వాడ్ ను కూడా రంగంలోకి దింపారు. మృతదేహాలను గుర్తించడంలో ఈ శునకాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. 15 అడుగుల లోతున ఉన్న వాటిని కూడా ఈ జాగిలాలు పసిగట్టగలవు. వీటితో పాటు 110 మంది సిబ్బంది కూడా టన్నెల్ లోకి ప్రవేశించారు. కాగా, ప్రత్యేక శిక్షణ పొందిన ఈ శునకాలు కేరళ పోలీస్ విభాగానికి చెందినవి. వీటిని ప్రత్యేకంగా హెలికాప్టర్ లో తీసుకువచ్చారు. ఈ ప్రయత్నంలోనైనా గల్లంతైన వారి ఆచూకీ లభిస్తుందేమోనని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## పాతబస్తీలో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్: నగరంలోని పాతబస్తీలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పాతబస్తీ మదీనా వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఘన్సీ బజార్ లోని హోల్ సేల్ క్లాత్ షోరూమ్ లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఐదంతస్తుల భవనంలో మంటలు ఎగిసిపడుతున్నాయి. దీనిపై సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది నాలుగు ఫైరింజన్లతో అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసే యత్నం చేస్తున్నారు. ఆ ఐదంతస్తుల భవనంలో చిక్కుకున్న వారిని రక్షించే యత్నం చేస్తున్నారు.



## బీబీనగర్ ఎయిమ్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన: ఎంపీ చామల

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లాలో బీబీనగర్ కేంద్రంగా ఉన్న ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బీబీనగర్ (ఎయిమ్స్, బీబీనగర్) ను భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు .ప్రతి రోజు ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్లు ఎంతమంది వస్తున్నారు, వాళ్లకు ఎటువంటి ట్రీట్మెంట్ అందుతుంది, అవసరమైన పేషెంట్ లకు ఆపరేషన్లు చేస్తున్నారా? లేదా? అని ఆరా తీసారు.క్యూ లైన్ లో నిల్చున్న ప్రతి పేషెంట్ ను పలకరిస్తూ, డాక్టర్ లు సమయానికి వస్తున్నారా?, అన్ని ఎక్యుప్మెంట్స్ ఉన్నాయా?సౌకర్యాలు ఎలా ఉన్నాయి? అడిగి తెలుసుకున్నారు ఎయిమ్స్ లో సిబ్బంది నియామకం జరుగుతుందా, జరిగితే ఎ ప్రాతిపాదికన జరుగుతుంది, దీనిని ఎ ఏజెన్సీ నిర్వహిస్తున్నది, దిని లో లోకల్ వాళ్ళ కి ఎంత వరకు ప్రాధాన్యత ఇస్తున్నారు? సిబ్బంది నియామకంలో అవకతవకలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అలాంటివి జరగకుండా పారదర్శకంగా ఉండాలని అన్నారు మిగతా సివిల్ వర్క్ ఎంత వరకు పూర్తి అయ్యింది, పూర్తి కాకా పోతే ఎప్పటి వరకు పూర్తి అవుతుంది, పేషెంట్ లకు అని సౌకర్యాలతో బిల్డింగ్ లు అందుబాటులోకి ఎప్పుడు వస్తాయి అడిగారు. బిల్డింగ్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేస్తామని గంతల చెప్పిన వాయిదాల దాటిపోయాయి అని గుర్తు చేస్తూ తర్వగా పూర్తి చేయాలని ఆదేశించారు బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా, డిప్యూ డైరెక్టర్ డాక్టర్ విపిన్ వర్గీస్ పాల్గొన్నారు.




## రోటర్ క్లబ్ ఆర్వీఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –

రోటరీ క్లబ్ భువనగిరి ఆర్వీఎం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మేఘ వైద్య శిబిరం వైఎస్ఆర్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది అధ్యక్షులు కరిపే నరసింహారావు ఎంపాల బుచ్చిరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు శిబిరంలో ఏర్పాటుచేసిన వైద్య సదుపాయాలు జనరల్ మెడిసిన్, , గైనకాలజీ, జనరల్ సర్జన్,, ఈ ఎన్ టి, ఆప్తమాలజిస్ట్, రక్త పరీక్షలు ఈసీజీ ఈ వైద్య శిబిరంలో నిర్వహించడం జరిగింది సుమారు2 25 మంది రోగులను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుచి పట్ల సత్యనారాయణ రెడ్డి దేవేంద్ర చారి కోశాధికారి కోక్కల కొండ నిమ్మయ్య పీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శెట్టి బాలయ్య యాదవ్ బండారు శ్రీనివాసరావు ఎన్నిక అధ్యక్షు పలుగుల ఆ గేశ్వరరావు తాటిపల్లి రవీందర్ డాక్టర్లు సాయి పల్లవి సునీత ప్రవళిక , ప్రాణవి పాల్గొన్నారు ఆర్ వి ఎం ఆస్పటల్ మేనేజర్ మంచినీళ్ళ లక్ష్మణ్ చిన్న లక్ష్మను గడ్డం గ్యాన ప్రకాష్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎలిమినేటి మాధవరెడ్డి 25వ వర్ధంతి విగ్రహానికి ఘనంగా నివాళులు.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

భువనగిరి పట్టణంలోని ఎలిమినేటి మాధవ రెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తదనంతరం వనపర్తి దగ్గర ఉన్నటువంటి మాధవరెడ్డి ఘాట్ వద్దకు వెళ్లి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమా మాధవ రెడ్డి మాజీ ఎమ్మెల్యే , రెమినేటి సందీప్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, టిడిపి నాయకులు, మాధవ రెడ్డి గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం విద్యుత్ మహిళా ఉద్యోగులకు ఘనంగా సన్మానం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిఅంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ మహిళా ఉద్యోగులు మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే కు పూలమాలవేసి మహిళా ఉద్యోగులకు పాటల పోటీలు ఆటల పోటీలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి కన్స్ట్రక్షన్ ఏడిఈ సంధ్య మరియు ట్రాన్స్కో ఏఈ సుగుణ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు బహుమతులను అందజేసి మహిళా ఉద్యోగులు అన్నింటిలో ముందుండాలని పని విషయంలో చురుకుగా రాణించాలని పురుషులతో సమానంగా పనిచేసి మహిళల సత్తాను చాటాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.07)


జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల ప్రజా పరిషత్ ఆఫీసు ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రము ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గాడి శ్రీనివాసు పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని,వేతనాలకు ప్రభుత్వము ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.పిఆర్సి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అన్నారు.కేటగిరీల వారీగా చెల్లించి జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించి అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు.ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యము కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా పంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేయాలని వేతనాలు పెంచాలని అన్నారు గత సంవత్సరము 34 రోజుల సమ్మె ప్రారంభ దశలో ఇప్పుడున్న ప్రభుత్వము హామీలు సమ్మె శిబిరాలకు వచ్చి హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయకపోవడం సోషనీయకమని అన్నారు.గతంలో ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకొని ఇప్పుడున్న ప్రభుత్వము కార్మికులకు బెనిఫిట్స్ అన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,వర్కర్ యూనియన్ అధ్యక్షులు పాశం బాలయ్య,సిల్వేరు రమేష్,బోనాల పోశయ్య,మార్కండేయ రామారావు శ్రీరామ్,కొమ్ము మల్లేశా,జెక్కి సాయిలు,శాంతమ్మ,రక్తని గంగమ్మ,బానోతు బూరమ్మ,పొట్ట మైసమ్మ,మడుపు శోభ,అండాలు,భాస్కర్,లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 6 మరియు 7 తేదీలలో దివ్య క్షేత్రం భద్రాద్రి శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

జన సముద్రం మార్చి 7 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించి కళ్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.గురువారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు మరియు ఏరు ఫెస్టివల్ విజయవంతంగా జరగడానికి అధికారులు కలిసికట్టుగా ఉండి విధులు ఎలా నిర్వహించారో మిథిలా స్టేడియంలో జరుగు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలు జరగడానికి నెల రోజుల సమయం ఉన్నందున అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేడ్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా 75% టిక్కెట్లు కేటాయించాలని, 25 శాతం మాన్యువల్ గా అందుబాటులో ఉంచుకోవాలని దేవస్థానం ఈవో కు సూచించారు. అలాగే లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించాలని, అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలని, సెక్టర్ లలో భారీకేడ్లు నిర్వహణ ఆర్ అండ్ బి మరియు పోలీస్ శాఖ వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భారీ కేడ్లు పటిష్టంగా జరిగేలా చూడాలని, నాసిరకంగా భారీకేడ్ల నిర్వహణ చేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కళ్యాణం మరియు పట్టాభిషేకం విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని అలాగే విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా టెంపరరీ టాయిలెట్లు మరియు ఐటీసీ ద్వారా నిర్మాణం చేపట్టే టాయిలెట్లు ఈనెల 31 వరకు పూర్తయ్యేలా చూడాలని,ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు మంచినీటి పరీక్షలు నిర్వహణకు సిబ్బందిని నియమించాలని, ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. మిథిలా స్టేడియంలో పర్మినెంట్ గా మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్, దేవస్థానం డి ఈ కు సూచించారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని, భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ భద్రత ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు లోతు ప్రాంతానికి వెళ్లకుండా మైకుల ద్వారా అనౌన్స్మెంట్ చేయాలని, అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని, ఎండలు ముదురుతున్నందున భక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, భక్తులు ఎక్కడపడితే అక్కడ చిరు తిండ్లు తినడం వలన ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని అందుకు ఎమర్జెన్సీగా 108 అంబులెన్స్ సరిపడా మందులు, అత్యవసరమైతే సిపిఆర్ చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు బస్టాండ్ నుండి కళ్యాణం జరుగు ప్రదేశానికి రావడానికి ఆటో చార్జీలు అధికంగా వసూలు చేయకుండా పరిమితికి మించి ఆటోలో ప్రయాణించకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఆర్టీవో చూసుకోవాలని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది కళ్యాణం జరుగు ప్రదేశాలలో ముఖ్యమైన కూడళ్లలో ఫైర్ ఇంజన్లు ఏర్పాట్లు చేయాలని,



హోటళ్లలో బయట అమ్మకాలు జరిగే టిఫిన్స్ సెంటర్లలో ఆహారాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ 24 గంటలు తనిఖీ చేయాలని, దేవస్థానంలో మరియు ప్రసాదం కౌంటర్లలో అమ్మే లడ్డూలను కూడా తనిఖీ చేసి సర్టిఫికెట్ అందించిన తర్వాతనే అమ్మకాలు జరిపే విధంగా చూడాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ విషయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు, ప్రసాదం అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తుల కొరకు జిల్లా నలుమూలలకు వెళ్లే విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని, కళ్యాణం వీక్షించడానికి ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి శాఖ అధికారులు మూడు హెలిపాడ్లను తయారు చేయించి సిద్ధంగా ఉంచాలని, కొత్తగా నిర్మాణం చేపట్టిన బ్రిడ్జి ఎంట్రెన్స్ దేవస్థానం డిజైన్ లో శిలాఫలకం తయారు చేయించాలని అన్నారు. అలాగే పర్ణశాలలో కూడా కళ్యాణం వీక్షించడానికి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుతం సీతారామ కెనాల్ పనులు జరుగుతున్నందున భక్తులు గోదావరిలోకి వెళ్లి స్నానాలు చేసే అవకాశం లేనందున షవర్ బాతులు ఏర్పాట్లు చేయాలని, భద్రాచలంలో స్వామివారి కళ్యాణానికి చేస్తున్న ఏర్పాట్లు మాదిరిగానే పర్ణశాలలో కూడా చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.అనంతరం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు శానిటేషన్ పరంగా ప్రత్యేక చర్యలు చేపడతామని, ఉదయం సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచుకొని పారిశుధ్య కార్యక్రమాలు చేయిస్తామని, అలాగే టెంపరరీ టాయిలెట్లు పర్మినెంట్ టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా జరిగేలా గ్రామ పంచాయతీ తరపున చూస్తామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులను అప్రమంతంగా ఉంచి సక్రమంగా విధులు నిర్వహించేలా చూస్తామని, ఐటీడీఏ ప్రాంగణంలో ముస్తాబు చేస్తున్న గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన ప్రారంభించడానికి సన్న హాలు చేస్తున్నామని, అలాగే ముక్కోటి ఏకాదశి సమయంలో గిరిజన మహిళల యొక్క స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన వంటకాలు మరియు మిల్లెట్ బిస్కెట్లు కోయకల్చర్ కు సంబంధించిన కళాఖండాలు నాయకపోడు కల్చర్ కు సంబంధించిన ప్రతిమలు, భక్తులకు విక్రయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.అనంతరం ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం విజయవంతంగా జరిగేలా మా శాఖ తరపున దాదాపు రెండువేల మంది పోలీసులతో అన్నిచోట్ల ప్రతిష్ట భారీ బందోబస్తుతో పాటు భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామని, కళ్యాణం జరుగు మిథిలా స్టేడియం మరియు పార్కింగ్ ప్లేస్, భక్తులు సేద తీరే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని అన్నారు. అనంతరం ఈనెల 8వ తారీఖు నాడు జరిగే మహిళా దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ను అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి రోహిత్ రాజ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధుసూదన్,దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారతపై సదస్సు

జనసముద్రం న్యూస్:(మార్చి 07)

హుజురాబాద్. హుజురాబాద్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని,కళాశాల మహిళా సాధికారత విభాగము మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో,మహిళా సాధికారత పై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి ఏ.శోభారాణి ఈ సదస్సుకు ముఖ్య వక్త గా హాజరై మాట్లాడుతూ,విద్యార్థులు ముఖ్యంగా మహిళా విద్యార్థులు,విద్యార్థి దశ నుండే రాష్ట్ర జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మహిళ హక్కుల పరిరక్షణ చట్టాలు,వాటిని అమలు చేసే యంత్రాంగము,స్వీయ రక్షణ మరియు తోటి వారిని రక్షించే విధానము మొదలగు అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా దేవి మాట్లాడుతూ.. అక్షరాస్యతతోనే మహిళా సాధికారత సాధ్యపడుతుందని,విద్యార్థులు కష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించి స్వయం సాధికారత పొందాలని,సమాజంలోని మహిళలను నిత్యం చైతన్య పరచాలని పేర్కొన్నారు.అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లారెడ్డి, అకడమిక్ సమన్వయకర్త లింగారెడ్డి,ఐ.క్యూ.ఏ.సి సమన్వయకర్త డాక్టర్ రేణుక,అధ్యాపకులు డాక్టర్ ఝాన్సీరాణి,డాక్టర్ సుమలత, డాక్టర్ స్వప్న,డాక్టర్ నరేందర్ డాక్టర్ మహిపాల్ రెడ్డి,శ్రీధర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ రమేష్ ని పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.07)

జనసముద్రం న్యూస్ మోటకొండూర్ మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు,ఈనాడు విలేఖరి బొజ్జ రమేష్ తల్లి బొజ్జ చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శుక్రవారం రోజున రమేష్ స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.జర్నలిస్ట్ రమేష్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మోటకొండూరు మండల ఉపాధ్యక్షులు బోట్ల నర్సింగరావు,కార్యదర్శి కొల్లూరు మల్లేష్,కోశాధికారి మమ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ దేవస్థానం హుండీ లెక్కింపు

జనసముద్రం న్యూస్:(మార్చి 07)

హుజురాబాద్ టౌన్. హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవస్థానం హుండీ ఆలయ అధికారుల సమక్షంలో శుక్రవారం లెక్కించారు. రూపాయలు 51,130/- వచ్చినవని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ లెక్కింపులో సభ్యులు పి.సత్యనారాయణ పరిశీలకులు దేవాదాయ ధర్మదాయ శాఖ కరీంనగర్,కే సుధాకర్ కార్య నిర్వహణ అధికారి,ఆలయ చైర్మన్ కొలిపాక శంకర్,ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

### మహిళల సాధికారత సమాజ పురోగతికి మార్గదర్శక అంకురాలు.

### కరీంనగర్ వాగ్దేవి క్లబ్ మహిళా అధ్యక్షురాలు రూపశ్రీ

జనసముద్రం న్యూస్: (మార్చి 07)



కరీంనగర్.మహిళల సాధికారత నేడు సమాజ పురోగతికి కీలకమైన అంశంగా మారింది. విద్య,ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు,అంతరిక్ష పరిశోధన వంటి ప్రతి రంగంలోనూ మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటూ ముందుకు సాగుతున్నారు.ఈ నేపథ్యంలో,మహిళల అభివృద్ధి లేకుండా సమాజ పురోగతి అసాధ్యమని కరీంనగర్ వాగ్దేవి క్లబ్ మహిళా అధ్యక్షురాలు రూపశ్రీ వ్యాఖ్యానించారు.ఆమె చెప్పిన మాటలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి .మహిళలు స్వతంత్రంగా ఆలోచించి, స్వయంసమర్థతను సాధించేందుకు తమకు అనుకూలమైన పరిస్థితులు అందుబాటులో ఉండాలి.సమాజం పురోగమించాలంటే మహిళల ప్రగతికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు.



### ఏ.ఎం ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ ను ప్రారంభించిన జమ్మికుంట

### మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం.

జనసముద్రం న్యూస్:(మార్చి 07) జమ్మికుంట. వీణవంక మండలం చల్లూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ.ఎం ఎలక్ట్రికల్ బైక్ షోరూంను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం శుక్రవారం రోజు ప్రారంభించి షోరూం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపినారు.అనంతరం షోరూమ్ యాజమాన్యం మరియు చల్లూరు గ్రామ ప్రజలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందంలను శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండి రషీద్,సతీష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





### హుజూర్ నగర్ నియోజకవర్గం లో ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించాలి

### ఆర్ డి ఓ కు వినతి పత్రం అందించిన... హుజూర్ నగర్ టిఎస్ జేఏ నాయకులు

### హుజూర్ నగర్ నియోజకవర్గం టీ ఎస్ జె ఏ అసోసియేషన్ అధ్యక్షుడు అల్వాలా రవి

సాక్షిత సూర్యపేట జిల్లా ప్రతినిధి : హుజూర్ నగర్నియోజకవర్గ కేంద్రంలో అన్ని సౌకర్యాల తో కూడిన పక్క జర్నలిస్టు భవనాన్ని నిర్మించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్. హుజూర్ నగర్ నియోజకవర్గం నాయకులు శుక్రవారం హుజూర్ నగర్ ఆర్ డి ఓ జె శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు అల్వాల రవికుమార్ మాట్లాడాతూ నియోజకవర్గం లో పక్క ప్రెస్ క్లబ్ భవనం లేక జర్నలిస్టులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకుఈరోజు హుజూర్నగర్ ఆర్డిఓ కు, అదేవిధంగా అంబేద్కర్ విగ్రహానికివినతి పత్రం అందించామన్నారు.వర్కింగ్ లో ఉన్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు,హెల్త్ కార్డులు, పోలీసు భరోసా కార్డులు,ఇంటి స్థలాలు లేదా పక్క ఇంటి నిర్మాణాలు చేపట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్ని యూనియన్ లతో కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చిలుక సైదయ్య గౌరవ సలహాదారులు బరిగల వీరయ్య నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లె సుధాకర్ పాల్గొన్నారు

## సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

### 28వ తేదీన తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నను జయప్రదం చేయండి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.07)

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-జిల్లా వ్యాప్తంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని,పోచంపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం ఈనెల 28న తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో పార్టీ మండల కమిటి సమావేశం పత్తి బిక్షపతి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అన్ని రంగాలలో జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని అన్నారు.జిల్లాలో కీలకమైన బస్వాపూర్ రిజర్వాయర్,గంధంమల్ల రిజర్వాయర్,కాలువల నిర్మాణము ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా ఉన్నదని ఉన్నారు.బస్వాపురం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందో కూడా ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన లేకపోవడం చాలా దారుణమని అన్నారు.జిల్లాలో 9 మండలాలకు పైగా మూసీ జల కాలుష్యంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.మూసీ ప్రక్షాళన,జల కాలుష్య నివారణ కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా కేటాయించలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా మూసీ ప్రక్షాళనకు,జలాల శుద్ధికరణకు ఎస్టిపి పాంట్లు ఎక్కడ ఏర్పాటు చేస్తారో కూడా గుర్తించ లేదని




తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రజలు వ్యక్తిగత సమస్యలైన రేషన్ కార్డులు,పెన్షన్లు,ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. మండలంలో ఆయా గ్రామాల్లో లింకు రోడ్లు,కాలువలపై బ్రిడ్జిల నిర్మాణం,ఇండ్ల స్థలాలు,గ్రామాలకు బస్సు,మురికి కాల్వల నిర్మాణం ఇలాంటి సమస్యలతో సతమతమవుతున్నారని ఈ సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను సమీకరించి మార్చి 28న మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నామని ధర్నాలు ప్రజలు పెద్ద ఎత్తున రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలి నర్సింహ కోరారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొట రామచంద్రారెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు,గూడూరు బుచ్చిరెడ్డి,అందల జ్యోతి మండల కమిటీ సభ్యులు నెల్లిగంటి జంగయ్య,నోముల కృష్ణారెడ్డి,కోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహుడు సన్నిధిలో ప్రతి శుక్రవారం నిత్య అన్నదానం





హుజూర్ నగర్ ఫిబ్రవరి 7 హుజూర్ నగర్ పరిధి ముత్యాల కెనాల్ కాలవ కట్టకు ప్రక్కన స్వయంభుగా వెలసిన శ్రీ పడగరాయి గుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా దాతల సహకారంతో ఆలయ కమిటీ వారు నిర్వహించారు అన్నదానం దాత జడ నాగరాజ్ అదేవిధంగా 25 కేజీల బియ్యం దాత పిట్టల వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పచ్చని ప్రకృతి అందమైన గుట్టలు మంచి వాతావరణం అనేకమైన పక్షులు కోలాహలం మధ్య ప్రక్కనే బీరబీరా కృష్ణమ్మ పరవళ్ళు త్రొక్కుతూ భక్తుల మదిని పులకరించే విధంగా ఉన్న ఈ ప్రాంగణంలో స్వామివారు స్వయంభుగా వెలయడం మన అదృష్టం ఆ స్వామివారి సన్నిధిలో అన్నదానం చేయటం ఆ స్వామివారి అనుగ్రహం అని ఇంతటి భాగ్యం మేము పొందుకున్నామని గర్వంగా తెలియజేయుచున్నాము అంతేకాక భక్తులు స్వామివారి సన్నిధానంలో జరిగే అన్నదాన కార్యక్రమంలో తారతమ్యం ఏ టువంటి భేదాలు లేకుండా పాల్గొని అన్నదాన్ని స్వీకరించలని ప్రతి శుక్రవారం అన్న దాన కార్యక్రమం ఉంటుంది కాబట్టి అందరూ పాల్గొని అన్నా దానాన్ని స్వీకరించి అన్నదానానికి అందరు సహకరించాలని వారు తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ స్వయంభుగా వెలిసిన శ్రీ పడగరాయిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కోరిన కోరికలు తీర్చి దుష్టశక్తుల నుంచి మాంత్రిక శక్తుల ను చీల్చి చెండ డే (నరసింహ) స్వామి నిత్యం భక్తులకు తోడుగా ఉండే స్వామి సంతాన అభివృద్ధి కలిగించే శ్రీ పడగరాయి గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆ స్వామి కృపకు పాత్రులు కాగలరని అదేవిధంగా ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్క భక్తుడు తన వంతు కర్తవ్యం గా తోడ్పడాలని వారి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగు పాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య ఆలయ ప్రధాన అర్చకులు ఇనుపకుతికెల నరసింహ మూర్తి అర్చకులు నరసింహ చారి వీరపల్లి కోటేశ్వరరావు నాగరాజు శంకరమ్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు




### మెగా వైద్య శిబిరం:


జనసముద్రం న్యూస్ భీమారం మార్చి 7: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు, భీమారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యనిర్వాహణ అధికారి జి, సుబ్బారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు వైద్య శిబిరంలో భీమారం మండల ప్రజలకు ఉచిత బిపి షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించినట్టు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళల శక్తిని బలాన్ని సూచిస్తుందని , మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా పొందే రుణాలను సరిగ్గా సద్వినియోగ పరుచుకొని కుటుంబార్థిక అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, రాజశేఖర్, లిఖిత, యశో తేజస్వి, ఐకేపీ ఏపీఎం త్రయంబకేశ్వర్ పాల్గొన్నారు



### విద్యుత్ సరఫరాలో అంతరాయం విద్యుత్ శాఖ.

జనసముద్రం న్యూస్(మార్చి 07)

హుజురాబాద్. హుజురాబాద్ పట్టణంలో శనివారం రోజున 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మత్తుల నేపథ్యంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ హుజరాబాద్ టౌన్ ఏ.ఈ ఎం శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజురాబాద్ పట్టణం మరియు బోర్నపల్లి,కొత్తపల్లి,తుమ్మనపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని దీనికి స్థానిక ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.




### మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

వెల్దండ,మార్చ్,08(జనసముద్రం న్యూస్)దశాబ్దాల కాలంగా మాదిగలు చేస్తున్న ధర్మ యుద్ధానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడం అభినందనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటిక రామస్వామి, పోలే రాజు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల కాలంగా అలుపెరుగని పోరాట ఫలితమే ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణ అని వారి సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమ కష్టాలు తెలిసినది కాబట్టే వర్గీకరణకు మద్దతు ప్రకటించాలని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం యావత్ మాదిగ ప్రపంచం రేవంత్ రెడ్డికి కృతజ్ఞులై ఉంటారని సందర్భంగా వారు గుర్తు చేశారు. స్వార్థ రాజకీయాల కోసం కొన్ని రాజకీయ శక్తులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పండిన చివరికి మాదిగల ఆకాంక్షన నెరవేరిందని ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం జరిగిన ధర్మ యుద్ధంలో అంతిమ విజయం మాదిగ లేదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈనెల 6న జరిగిన తెలంగాణ రాష్ట్ర కేబినెట్లో ఏబిసిడి వర్గీకరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ మంత్రి వర్గానికి రాష్ట్ర నేతలకు మాన్యులో మందకృష్ణ మాదిగ వారు ప్రత్యేకంగా కృతజ్ఞ్యాభినందనలు తెలియజేశారు



### సెంట్రల్ లైటింగ్ ప్రారంభం:

జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 7: ఇందారం నుండి హైదరాబాద్ వరకు ఉన్న స్టేట్ హైవే 1 పై ఇందారం వద్ద రోడ్డు నిర్మాణ సంస్థ హెచ్ కె ఆర్ నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం రోజున ప్రారంభించారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రహదారిపై సెంట్రల్ లైటింగ్ వల్ల రాత్రివేళ ప్రయాణాలు చేసే ప్రయాణికులకు, రోడ్డు దాటే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, ఇందారం ఓపెన్ కాస్ట్ ఫ్లైఓవర్, ఓవర్ బ్రిడ్జి నుండి ఇందారం ఎక్స్ రోడ్ వరకు వరకు , హెచ్ కె ఆర్ సంస్థ చొరవ తీసుకొని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు, ఈ కార్యక్రమంలో హెచ్ కె ఆర్ సంస్థ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి కాల్వలతో చెరువులు నింపి ఆ గంగమ్మ తల్లికి పూజలు చేసిన ఎమ్మెల్యే కుంభం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి భువనగిరి మండలంలోని బస్వపురం ప్రాజెక్ట్ నుండి కాలువ ద్వారా గచ్చుబాయి చెరువు నింపి పెంచికల్ పహాడ్,రామచంద్రాపురం, కేసారం, బాలంపల్లి, చందుపట్ల, కుమ్మరిగూడెం, వీరవెల్లి గ్రామాల చెరువులకు నీరు విడుదల చేసిన సందర్భంగా నీటి ప్రవాహాన్ని రైతులతో కలిసి పరిశీలించి గంగమ్మ తల్లికి పూజలు చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి . నీటి విడుదలపై రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్ పోదాంశెట్టి వెంకటేశ్వర్లుసేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ సేవాదళ్ అధ్యక్షుడు శ్యామల రవీందర్ పల్లెల యాదగిరి చిక్కుల వెంకటేశం బొమ్మ శ్రీను నాగయ్య స్నానం కృష్ణ పడిగేల ప్రదీప్ , మజా హర్, స్వామి కార్తీక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో అంతరాయం:

జనసముద్రం న్యూస్ భీమారం మార్చి 7: భీమారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల(8) తేదీనశుక్రవారం రోజున ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులు సహకరించగలరని భీమారంవిద్యుత్ శాఖ అసిస్టెంట్ఇంజనీర్ బండ శంకర్ తెలిపారు

## చిట్యాల రాంచందర్ మృతి రజక సమాజానికి తీరనిలోటు.

### -ఐలమ్మ మనవడికి ఘన నివాళులర్పించిన టి.ఆర్.ఆర్. ఎస్ నాయకులు..





జనసముద్రం న్యూస్:(మార్చి 07) హుజురాబాద్. చాకలి ఐలమ్మ మనుమడు, పాలకుర్తి గ్రామ సర్పంచ్గా 21 సంవత్సరాలు ప్రజలకు సేవలందించిన చిట్యాల రాంచంద్రయ్య అకాలమరణం రజక సమాజానికి తీరని లోటని టీ.ఆర్. ఆర్.ఎస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు, ఏదునూరి వీరన్న,మిన్నలపురం జలంధర్,రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేందర్,జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి యాకన్న,జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్,జిల్లా అధ్యక్షురాలు కాసర్ల యాకలక్ష్మీ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు చాగంటి వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు,కాప్రా మండల అధ్యక్షులు పొలాస సాయికుమార్ తదితరులు రాంచంద్రయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాంచంద్రయ్య సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని,ఆయన ఆశయాలను కొనసాగించేందుకు సమాజం కృషి చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు.



## అంతర్జాతీయమహిళా దినోత్సవం మండల ప్రజా పరిషత్ మహిళ ఉద్యోగులు ఘనంగా సన్మానం

జన సముద్రం న్యూస్ జిల్లాప్రతినిధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ రోజు మండల ప్రజా పరిషత్ బొమ్మలరామారం సమావేశ మందిరం నందు ఎస్ శ్రీలక్ష్మి ఏపీవో, స్వాతి జియాలజిస్ట్, కార్యాలయ మహిళా సిబ్బంది, మహిళా పంచాయతీ కార్యదర్శులు, మహిళా కంప్యూటర్ ఆపరేటర్, ఈజీఎస్ మహిళా సిబ్బంది, వెలుగు మహిళా సిబ్బంది, విద్యాశాఖ కంప్యూటర్ ఆపరేటర్స్ ను ఘనంగా శాలువాతో సన్మానించిన శ్రీ పి.జ్యోతి కుమార్ మండల ప్రత్యేక అధికారి, వి.రాజా త్రివిక్రమ్ ఎంపీడీవో, జి. జ్ఞాన ప్రకాష్ రెడ్డి పర్యవేక్షకులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి7.3.25కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో జగద్గిరిగుట్ట డివిజన్ 126 దేవమ్మ బస్తీ లో 17.00 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... గత పదకొండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు మరియు దేవమ్మ బస్తీ అధ్యక్షులు రుద్ర అశోక్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, జైహింద్, మజ్జి శ్రీనివాస్, విఠల్ ముదిరాజ్, ముంతాజ్, అజం, నాని, నాగరాజు గౌడ్, మహేందర్, జయకృష్ణ, దేవమ్మ బస్తీ బసవేశ్వర్, కోశాధికారి ప్రవీణ్ చారి, బస్తీ వాసులు శ్రీనివాస్ గుప్తా, తిరుమల్ రెడ్డి, వెంకట్రావు, నరేందర్ రెడ్డి, వీరాచారి, రామ్ రెడ్డి, వెంకటేష్, నాగిరెడ్డి, సురేష్, జి. పద్మమ్మ, మల్లన్న, రాములు, మహేందర్ గౌడ్, శ్యామ్, వేణుగోపాలరావు, సన్నీ, ఆంజనేయులు, మహేష్ గౌడ్, విష్ణు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే రైతు రాజు

### కేసీఆరే మళ్లీ సీఎం కావాలని రైతులు గట్టిగా కోరుకుంటున్నారు : డీసీసీబీ మాజీ చైర్మన్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోయాదగిరిగుట్ట: కోతకు వచ్చిన పంటలు నీరు అందక, లో వోల్టేజ్ తో మోటార్లు సరిగా నడవక పూర్తిగా ఎండిపోయిన పంటలను చూస్తుంటే ఏడుపొస్తోందని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని మాసాపేట గ్రామానికి చెందిన యువరైతు ఎమ్మ శ్రీకాంత్ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతును పరామర్శించారు. ఇప్పటి వరకూ ఎంత పెట్టుబడి పెట్టావని రైతును అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని రాబోయేది కేసీఆర్ పాలనేనని మీకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.శ్రీకాంత్ తన భార్య మెడలో నుంచి బంగారాన్ని కుదరబెట్టి వ్యవసాయం చేస్తే నాలుగు ఎకరాల భూమి పూర్తిగా ఎండిపోయింది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధతతో కాళేశ్వరం జలాలు సకాలంలో అందించక పోవడంతోనే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. కాళేశ్వరం జలాలు విడుదల చేస్తే కేసీఆర్కు పేరు వస్తుందన్న అక్కస్సుతో రేవంత్ రెడ్డి రైతులను అరిగోష పట్టిస్తున్నాడని మండిపడ్డారు. రైతాంగమంతా ముక్తకంఠంతో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని గట్టిగా కోరుకుంటున్నారన్నారు. ఆయన పాలనలోననే వ్యవసాయం ఒక స్వర్ణ యుగంగా మారిందని రైతులే మాట్లాడుకుంటున్నారని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నీళ్లు తీసుకొచ్చామని నా పేరు నీళ్ల ఐలయ్య అని ప్రగల్బాలు పలుకుతున్నాడని మండిపడ్డాడు. నీళ్ల ఐలయ్య కాదని కరువు తెచ్చిన ఐలయ్య అని అన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం



ఇవ్వాలన్నారు. త్వరలో ఎండిపోయిన పంటలపై రైతులకు బాసటగా నిలిచేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలను తిరిగి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా నాయకులు హరీష్ రావు కేటీఆర్ సిద్ధమవుతున్నారని అన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం నిలువలేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, రైతుల పరుస్థితి బాగాలేదన్నారు. కేసీఆర్ పాలనలో పంటలు ఎండిపోయిన దాఖలాలు లేవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు సరైన సమయంలో విడుదల చేస్తే ఈ దుస్థితి ఉండేది కాదు. లో ఓల్టేజీ కరెంట్ కారణంగా పంటలకు నీళ్లు పారడం లేదన్నారు. తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

### రవీంద్రశర్మ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి.

### సురేష్ సెక్రెటరీ జిల్లా న్యాయసేవాధికార సంస్థ,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 7

మహబూబాబాద్. జిల్లాలో దేశవ్యాప్తంగా పెద్దఎత్తున జరిగే జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా, మహబూబాబాద్ జిల్లాకోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ అదేశాలమేరకు సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాసేవాధికార సంస్థకు సెక్రటరీ అయిన సురేష్ మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మరియు ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులను కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టుల్లో వేల సంఖ్యలో కేసులు పెండింగ్ లో ఉన్నాయని అన్ని కేసులను సాధారణ పద్ధతిలో పరిష్కరించడం సాధ్యంకాదని, అందుకనే జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకుని రాజీపడ గలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో




ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, మహబూబాబాద్ సబ్ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు దేవేందర్, సర్వయ్య, రాజేష్, రవి కుమార్ మరియు కోర్ట్ కానిస్టేబుల్స్ హాజరయ్యారు.



## కూకట్పల్లి నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ని మర్యాదపూర్వకంగా కలిశాం

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి

6.3.25దామోదర్ రాజనర్సింహ మంత్రి గారు కచ్చితంగా ఆస్పత్రి ఏర్పాటు గురించి తొందర్లోనే కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలకు మంచి శుభవార్త వింటారని హామీ ఇచ్చారు..కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ప్రజలను ప్రజల ఇబ్బందులను పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం.. అందుకే ప్రజలు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడ గొట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారు. ఇదే విధంగా రాబోయే రోజుల్లో లోకల్ బాడీ ఎలక్షన్లో కూడా కచ్చితంగా అన్ని సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని గంటాపదంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, మేకల మైకెల్, కోఆర్డినేటర్ తూము సంతోష్ కుమార్, దేవ సహాయం రవి, డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, ఎస్సీ సెల్ బండిగ నరసింహ, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..



## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్ గా కాస నర్సింహా యాదవ్

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 6.3.25

కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఐ ఎన్ టి యు సి కార్మికులు బీదర్ మస్తాన్, ఎండీ హుస్సేన్, షరీఫ్, జావీద్, భీముడు కాస నర్సింహా యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నర్సింహా యాదవ్ మాట్లాడుతూ జాతీయ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు డా గొంగళ్ళ సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సహకారం తో కార్మిక విభాగం బలోపేతం చేసి పారిశ్రామిక రంగం లో మరియు ఇతర రంగంలో పని చేస్తున్న అర్హులైన కార్మికులకు ప్రభుత్వ పథకాలు ఇపించడం లో నా వంతు కృషి చేస్తానని తెలియజేసారు ఈ కార్యక్రమం లో మైసయ్య, తదితరులు పాల్గొన్నారు



## సాయి అలేఖ్య సాంస్కృతిక అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బండి రమేష్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 6.3.25

మూసాపేట వై జంక్షన్ వద్ద గల అభినందన్ గ్రాండ్ హోటల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సంస్థ అధ్యక్షురాలు అరుణ ను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా రమేష్, మాట్లాడుతూ ఆకాశం సగం అవకాశాల్లో సగం ఇవ్వమనే స్థాయి నుంచి ఆకాశమే హద్దుగా ఎదిగిన మహిళ తీరు అద్భుతమని కొనియాడారు.అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష పదవికి సైతం పోటీ పడే స్థాయికి మహిళ ఎదగడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మరియు ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి. పి.డి.ఎస్.యూ జిల్లా కార్యవర్గం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 7

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డీఈఓ ఆఫీస్ లో సూపర్డెంట్ జ్యోతి కి పిడిఎస్యు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పర్మిషన్ను రద్దు చేయాలని ముందస్తు అడ్మిషన్ చేస్తున్న స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదారపు నాగరాజు, బోనగిరి మధు మాట్లాడుతూ... 2025-26 విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా అకస్మాత్తుగా జిల్లా వ్యాప్తంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో బోడ్ లు వెలిశాయని, గ్రామాలలో తిరుగుతూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తూ ఎటువంటి అకామిడేషన్ చూపించకుండా బ్రోచర్లో ఫీజులను మెన్షన్ చేయకుండా తల్లిదండ్రుల దగ్గర వాళ్ళ అమాయకత్వం ఆసరా చేసుకొని లక్ష నుంచి లక్షన్నర వరకు ఫీజు ఉందని చెప్పి ముందుగా 10,000 కట్టి స్లాట్ బుక్ చేసుకోవాలని ప్రచారానికి దిగారని తెలిపారు. కావున తక్షణమే ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి కార్పొరేట్ విద్యాసంస్థను గిరిజన ప్రాంతాల్లో రాకుండా ఉండాలంటే పర్మిషన్ ఇవ్వవద్దని అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావున ఇదే విషయమై డీఈవో కార్యాలయంలో స్కూలు పర్మిషన్, యాజమాన్యం వైఖరి పై స్పందించిన అధికారి తక్షణమే చర్యలు చేపడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మునగాల మహేష్ టౌన్ అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి సుస్మంత్ పాల్గొన్నారు.విప్లవ అభివందనాలతో... బోనగిరి మధు.

# మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది,

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి,**

**సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలి,**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 7

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు జరిగాయి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవం ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని,విద్య ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు, ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, లు మాట్లాడుతూ సమాజం, కుటుంబంనిజమైన అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ రంగాలలో మరింత ప్రోత్సాహం అవసరమని అన్నారు, వేడుకలకు హాజరైన డిఎంహెచ్వో డాక్టర్ మురళీధర్, సి డబ్ల్యు సి చైర్ పర్సన్ నాగవాణి, డి ఎ వో విజయనిర్మల, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, షీ టీమ్స్ సబ్ ఇన్స్పెక్టర్ సునంద, సిడబ్ల్యుసి మెంబర్ పి.అశోక్, జయశ్రీ, లక్ష్మి, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, కమలాదేవి,తదితరులు మహిళా సాధికారత అభివృద్ధిపై మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు,

# డప్పులతో మాదిగల ఆత్మగౌరవ మహా ప్రదర్శనను

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 7

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం నుండి నెహ్రూ సెంటర్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో డప్పులతో మాదిగల ఆత్మగౌరవ మహా ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ ఏబిసిడిల వర్గీకరణ పోరాటం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ షమీం అక్తర్ గారి నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిషన్ లోని లోపాలను సవరించుకోవాలని అదేవిధంగా ఎస్సీలను ఏ బి సి అనే మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు గ్రూపులుగా ఏర్పాటు చేయాలని అలా చేస్తేనే ఎస్సీ లో ఉండబడే 59 ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని అలాగే ఈ రాష్ట్రంలో అత్యధికంగా ఉండబడినటువంటి మాదిగల కులానికి మంత్రివర్గంలో ఇద్దరు మాదిగ ఎమ్మెల్యేలకు చోటు కల్పించాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ మండల తహసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ ఎంఎస్పి మహిళ జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక మాదిగ ఎమ్మార్పీఎస్ మహబూబాద్ జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్ మాదిగ మహబూబాబాద్ నియోజకవర్గ ఎంఎస్పి ఇన్చార్జ్ సోమయ్య మాదిగ, సీనియర్ రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, ఎం ఎస్ పి



జిల్లా నాయకురాలు బోడ సుమిత్ర ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు ఇనుగుర్తి మణమ్మ మాదిగ మంద సావిత్ర మాదిగ ధైద వెంకటమ్మ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పులి సతీష్ మాదిగ, కందిపాటి బిక్షపతి మాదిగ, గంట శ్రీనివాస్ మాదిగ, దాసరి సంజీవ మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు చల్లగొల్ల వెంకటేశ్వర్లు, వివిధ మండలాల నుంచి పాల్గొన్నటువంటి గుగ్గిళ్ళ నవీన్ మాదిగ, మాతంగి అనిల్ మాదిగ, అయినాల వెంకన్న మాదిగ ,సోమారపు లింగన్న మాదిగ, శేషం కిరణ్ మాదిగ ,శ్రీ పాలు,ఉపేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.




## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా ఉచిత మెగా వైద్య శిబిరం

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 6.3.25124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పిజేర్ నగర్ యువశక్తి మహిళా మండలి హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్స్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వైద్య పరీక్షల ప్రక్రియను పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మందికి పైగా పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. వైద్య శిబిరం నిర్వహించిన మహిళా మండలి వారికి మరియు హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలియచేసారు.కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పాండుగౌడ్, జి.రవి, పోశెట్టిగౌడ్, మహిళా మండలి సభ్యులు డి. గణిత (అధ్యక్షురాలు), టి.విజయ్ కుమార్ హెల్పింగ్ ఆర్ట్స్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ , ఫణి కుమార్, జోహార్ సింగ్, రవి, మాధురి, సరిత, వాసంతి, ధనలక్ష్మి, షామిలి, నాగమణి, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి:

జన సముద్రం న్యూస్ జైపూర్ మార్చి 7: చెన్నూరు నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై గురువారం రోజున అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ గెస్ట్ హౌస్ నందు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలసి నిర్వహించారు, అధికారుల తో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గం లో డి ఎం ఫ్ టి, సి ఎస్ ఆర్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం 2024-2025 ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు పూర్తి చేయాలని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వచ్చేది వేసవికాలం కాబట్టి నీటి ఎద్దడి ఏర్పడకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టాలని, ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులు నిరంతరం మానిటర్ చేస్తూ ఉండాలని, చెన్నూర్ నియోజకవర్గం లోని మూడు మున్సిపాలిటీలు ఐదు మండలాలలో కరెంటు సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు, సమీక్ష సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం, డి ఆర్ డి ఓ పి డి కిషన్, విద్యుత్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు




## గుండెపోటుతో మరణించిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం ఇప్పించిన రవి సింగ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 6.3.25

శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లో కట్టెల మండిలో గత కొన్ని సంవత్సరాలుగా కట్టెల మండి ఓనర్ శ్రీనివాస్ దగ్గర శ్రీకాకుళానికి చెందిన కార్మికుడు దుర్యోధన అక్కడ పని చేయడం జరుగుతుంది... కట్టెల మండిలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు గుండెపోటు రావడంతో దుర్యోధన అనే కార్మికుడు మరణించడం జరిగింది... మరణించిన కార్మికుడు దుర్యోధన కుటుంబ సభ్యులకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని వాళ్ళ కుటుంబ సభ్యులు, బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ను ఆశ్రయించారు.. వెంటనే స్పందించిన రవిసింగ్ మియాపూర్ కట్టెల మండి ఓనర్ శ్రీనివాస్ దగ్గరికి వెళ్లి చనిపోయిన దుర్యోధన కుటుంబానికి ఏలాంటి ఉపాధి లేకపోవడంతో కుటుంబ సభ్యులకు ఎలాగైనా తగిన ఆర్థిక న్యాయం జరగాలని ఆ కుటుంబానికి, మూడు లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది.. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..




## స్త్రీ, పురుష సమానత్వం కై పోరాడుదాం. పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు అందే మంగ.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 7

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పిఓడబ్ల్యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా సదస్సును జిల్లా కార్యదర్శి పూకే పద్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు అందే మంగ మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకు స్త్రీలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని ప్రభుత్వం పాలకులు చట్టాలను అమలు చేయడంలో విఫలం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్భయ అభయ ఫోక్సో లాంటి చట్టాలు తీసుకువచ్చినప్పటికీ వాటి అమలులో పురోగతి లేదన్నారు. స్త్రీ పురుష సమానత్వం కావాలని కొట్లాడుతుంటే బిజెపి ప్రభుత్వం మత చాందస భావజాలంతో మనస్మృతిని తిరిగి పునర్జీవం చేయడానికి పూనుకొని పితృస్వామ్య భావజాలాన్ని పెంచి పోషిస్తుందని దుయ్యపట్టారు .అందుకే మహిళలు అన్ని రంగాలతో పాటు దేశంలోని అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించే విధంగా చైతన్యం కావాలని తమ హక్కుల కోసం గల మెత్తని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా నాయకులు గుజ్జు కృష్ణవేణి, బట్టు భిన్నమ్మ,కళమ్మ , కందుకూరి యశోద, సోమక్క, పద్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.




## పార్లమెంటులో కనీస మద్దతు ధర చట్టం చేయాలి డిమాండ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 7

మహబూబాబాద్ జిల్లాలో పార్లమెంటులో కనీస మద్దతు ధరల చట్టం ఎంఎస్పిని చట్టం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.రాస్తారోకో అనంతరం ఎస్కేఎం జిల్లా కన్వీనర్ కామ్రేడ్ దేవేందర్ అధ్యక్షత జరిగిన కార్యక్రమాల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలన్న ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పొమ్మన్న ఏ ఐ పి కే ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య లు మాట్లాడుతూ పార్లమెంటులో డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసుల మేరకు %ఎ%2౦50 కనీస మద్దతు ధర చట్టాన్ని వెంటనే తీసుకురావాలని రైతు రుణ విముక్తి చట్టాన్ని తేవాలని కేంద్ర విద్యుత్ 20 20 సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని భారత నూతన అటవీ సంరక్షణ నియమాలు2022ను రద్దు చేయాలని భారత నూతన వ్యవసాయ మార్కెట్ సవరణ ముసాయిధ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని రైతాంగనికి ఇచ్చిన హామీలు అన్నిటిని వెంటనే అమలు చేయాలని వాళ్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వము కార్పొరేట్ వ్యవసాయ విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వివిధ రైతు సంఘాల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు జి సక్రు కే భాస్కర్ రెడ్డి ఊడుగుల లింగన్న మైనం యాకయ్య ఎస్ కే బాబు రామచంద్రుని మురళి వల్లపు సాయిలు వెంకన్న రమేష్ సోమక్క తదితరులు పాల్గొన్నారు




## తాజ్ పూర్ పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవ వేడుకలు

**విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.07)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా బాధ్యత నిర్వహిస్తూ తోటి విద్యార్థులకు భోదన నైపుణ్యంతో బోధించడం జరిగింది.మిగతా విద్యార్థులు ఉత్సాహంగా ఆకట్టుకున్నారు.స్వయం స్వపరిపాలన దినోత్సవంలో జిల్లా విద్యాధికారిగా రేహాన్,మండలం విద్యాధికారిగా కౌశిక్,ప్రధానోపాధ్యాయులుగా సుహాన మరియు ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాల్గొని స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు.ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా డా.ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే భావితరాలకు పునాదులని,బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు,పాఠశాలకు మరియు మన గ్రామానికి మంచి పేరు తీసుకొని వస్తారని ఆశిస్తున్నానని విద్యార్థులను ఆశీర్వదిస్తూ వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రచ్ ఏర్పాటు చేసి మహిళలకు కానుక ఇవ్వాలి సీఐటీయూ



జనసముద్రం రామకృష్ణపూర్

సింగరేణిలో వివిధ గనులు,విభాగాల్లో పనిచేస్తున్న మహిళల కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా క్రచ్ ఏర్పాటుపై ఆదేశాలు ఇచ్చి బహు మతిగా ఇవ్వాలని,గత మూడు సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భూపాలపల్లి మొదలుకొని అన్ని ఏరియాలలో జీయం లకు,డైరెక్టర్లకు వినతి పత్రాలు అందజేసిన ఇప్పటివరకు ఎక్కడ ఆచరణలోకి తీసుకు రాలేదని,మరోవైపు గెలిచిన సంఘాలు స్ట్రక్చర్ సమావేశంలో మాట్లాడమని దాటవేస్తున్నారే తప్ప ఆచరణలోకి తీసుకురావడం లేదని మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోవాలి స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి క్రచ్ ఏర్పాటుపై ప్రకటన తీసుకురావాలని గుర్తింపు సంఘానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామని మందమర్రి బ్రాంచ్అధ్యక్షులు ఎస్.వెంకట్ స్వామి కార్యదర్శి,అల్లి రాజేందర్ లు ప్రకటన ద్వారా తెలియజేసారు.




## గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ విద్యార్థి మాథ్స్ ఒలంపియాడ్ లో డిస్టిక్ టాపర్గా విజయం సాధించాడు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 7

మహబూబాబాద్జిగీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ విద్యార్థి మాథ్స్ ఒలంపియాడ్ లో డిస్టిక్ టాపర్గా విజయం సాధించాడుఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన రెండు తెలుగు రాష్ట్రాల ప్రతిభావంతుల అవార్డుల మహోత్సవం హైదరాబాద్ లోని శ్రీ త్యాగరాయ ప్రధాన వేదికలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో తెలంగాణ మాథ్స్ ఒలంపియాడ్ లో డిస్ట్రిక్ట్ మొదటి ర్యాంకు సాధించిన మా విద్యార్థి ఎస్ కీర్తన్ ప్రతిభ వెలుగులోకి రావాలంటే పోటీలు అనివార్యం విద్యాబోధనలో ప్రతిభతో పాటు నైతిక విలువలు విద్యార్థిని విద్యార్థులకు అవసరమని పేర్కొన్నారు అనంతరం శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రావు మమత వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్ ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవ

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

"మహిళలు మహారాణులు"





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 7

మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సామూహిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జ్ సురేష్ , జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, మరియు పరిపాలన అధికారి క్రాంతి కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి టీఎస్ సీపీఎస్ఈ యు రాష్ట్ర కార్యదర్శి షేక్. ముబీన్ అహ్మద్ అధ్యక్షత జరిగినది ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సి సురేష్ మాట్లాడుతూ ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని అలాగే మహిళలు దేనికి తక్కువ కాదని వారు కూడా సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని ఇకముందు ఇంకా అభివృద్ధి బాటలో పయనించి ప్రతి మహిళ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించుకుంటూ మహిళలు సమాజానికి మంచిపేరు తేవాలని మరియు ఉద్యోగులు తమ ఉద్యోగాలను సక్రమంగా నిర్వర్తించి మంచి పేరు తేవాలని కోరినారు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి మాట్లాడుతూ ఈ రోజు జరుపుకుంటున్న సామూహిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు అక్కడ విచ్చేసిన లోక్ ఆదాలత్ క కక్షిదారులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపినారు మరియు పరిపాలన అధికారి క్రాంతి కుమార్ తన తండ్రి తాను పది నెలలు ఉన్నప్పుడు స్వర్గస్తులయితే మాతృమూర్తి అయిన అమ్మగారే ఎంతో కష్టపడి నన్ను ఈ స్థాయిలో ఉండడానికి కారణమని అందుకు తన జీవితమే మంచి ఉదాహరణ అని భావోద్వేగంతో చెప్పారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ అహ్మా ఖాన్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ పూస శ్రీనివాస్, ఝాన్సీ రుచిత స్వాతి సీనియర్ సూపరిండెంట్లు శైలజ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వెంకిర్యాల కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులను మూసి వేయించిన గ్రామస్తులు

**సంతకాలు సేకరించి ఆప్కారి శాఖ,పోలీస్ శాఖ,గ్రామపంచాయతీ కార్యదర్శిలకు వినతి పత్రం అందజేత**







యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 07)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఇటికాల నవీన్ పిలుపు మేరకు వెంకిర్యాల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరె నరసింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి నకిర్త అశోక్,మాజీ వార్డ్ మెంబర్ తలారి మల్లేష్,మాజీ ఉపసర్పంచ్ కొండూరి వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఇటికాల శంకరయ్య,చెరుకు బాల్రాజ్ గౌడ్,పొన్న పాండు,ఓట్టి పల్లి కుమార్,యాఖరి రమేష్,మారబోయిన పోశయ్య,పాల భాస్కర్ గాయపాక మరియు గ్రామ పెద్దల సమక్షంలో యువజన సంఘాల యువకులు ముందుకు తరలివచ్చి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఓ యువత మేలుకో అనే నినాదంతో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో బెల్ట్ షాపులను మూసి వేయించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ వెంకిర్యాల గ్రామంలో యువత మద్యానికి బానిసై ఉదయం 5 గంటల నుండే మద్యం తాగుతూ ఇప్పటివరకు ఐదు ఆరు మంది యువకులు మరణించడం జరిగిందని,మద్యం తాగిన కుటుంబాలలో కలహాలతో,గొడవలతో విడాకుల వరకు వెళ్లాయని,మద్యానికి డబ్బులు లేక గ్రామంలోని వ్యవసాయ బావుల వద్ద ఉన్న మోటార్లు,కరెంటు వైర్లు,ట్రాక్టర్లలోని బ్యాటరీలు దొంగిలించి మద్యం సేవిస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తూ,యువజన సంఘాల నాయకులు,యువకులు కలిసి ఆప్కారి డిపార్ట్మెంట్ కు మరియు పోలీస్ శాఖ వారికి మరియు వెంకిర్యాల గ్రామపంచాయతీ వారికి లెటర్ రాసి సంతకాలు సేకరించి గ్రామానికి సహకరించాలని తీర్మానించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో చెరుకు గణేష్ గౌడ్,సోము జంగయ్య,నాశబోయిన మురళి,చింతల సురేందర్,జంగ సతీష్,బలరా ఐలయ్య,కుంభం రమేష్,ఆరె భాస్కర్ ,చెరుకు మహేష్,టంగుటూరి గణేష్,ఉప్పల శ్రీశైలం,కుంభ అశోక్,మేకల మహంకాళి, పర్వతం నరసింహ,తలారి గణేష్,సుర్వి భాస్కర్,ఆరే మహేష్,కుంభ మల్లేష్, మారబోయిన భాస్కర్,నాశబోయిన శ్రీకాంత్,కుంభం శ్రీకాంత్,నాకీర్తి చరణ్, మార బోయిన దుర్గ ప్రసాద్,ఆర్య నాగరాజు,మారబోయిన చింటూ,ఆరె కిరణ్,ఆరే వికాస్,ఆరే విక్రమ్,ఆరె దుర్గ ప్రసాద్,మారబోయిన దిలీప్,మారబోయిన శ్రీకాంత్,కుంభం చింటూ,ఆరే నవీన్, నాశబోయిన ప్రవీణ్,శ్రీరామ్,శివ,మారబోయిన దిలీప్,ఆర్ఎస్ శివ,జవాజి దుర్గ ప్రసాద్, మార బోయిన నరేష్,కుంభం శేఖర్,పూస కిట్టు,ఆరె నాగరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పద్మశాలీల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తే ఖబడ్దార్

**ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న సంఘమే తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ( టిఆర్పిఎస్)**

**తప్పుదోవ పట్టించే కుట్రదారులకు హెచ్చరిక**

**09న నిర్వహించే మహాసభ టీఆర్పీపిఎస్ కు ఎలాంటి సంబంధం లేదు**

**మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 7మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం అమూల్య గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 18 మండల అధ్యక్షులు కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది పద్మశాలీల ఐక్యతను విఛిన్నం చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర పద్మశాలీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న అన్నారు.శుక్రవారం నెల్లికుదురు మండల కేంద్రంలోని అమూల్య వేడుకల మందిరంలో జిల్లా పద్మశాలీ సంఘం అత్యవసర సమావేశం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి వేముల వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ మధ్య కాలంలో పద్మశాలీయుల్లో ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి పద్మశాలి కులంలోనే కొన్ని శక్తులు కుయుక్తులు పన్నుతున్నాయని అన్నారు.రాష్ట్ర,జిల్లా సంఘం మాదే అని ఈనెల 9న పద్మశాలి 8వ మహాసభ అని పద్మశాలీలను అయోమయానికి గురిచేస్తూ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ సభకు టిఆర్పిఎస్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు.కులాల మధ్య చిచ్చు పెట్టే ఇలాంటి వారిని మండలాలకు రానివ్వద్దని,ఎదుర్కోవాలని సూచించారు.ఎవరో నలుగురు వ్యక్తులు మాకు మేమే అధ్యక్షులమని ప్రకటించుకుని ఓకే కులంలో రెండు సంఘాలు పెట్టి విచ్ఛిన్న కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.మొదట మీ పక్షాన ఎంత మంది ఉన్నారో తేల్చి మండలాలల్లో ప్రజాస్వామ్య బద్ధంగా కమిటీలు వేసుకుని గెలిచిన తర్వాతే జిల్లాలో తిరగాలని హితవు పలికారు.విభజించి పాలించ వద్దని,పెత్తనం,పదవుల కొరకు ఇలాంటివి చేయవద్దని ఓకే సంఘంలో ఉండి పద్మశాలీల హక్కులు,అభ్యున్నతి కొరకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల రామకృష్ణ,కోశాధికారి పెండెం రమేష్,రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు,శ్రీరాములు,యాదగిరి,మహిళా అధ్యక్ష కార్యదర్శులు, మరిపెడ మండలం తానం చెర్ల గ్రామ మాజీ సర్పంచ్ దిగిజెర్ల శ్వేత,ఇనుగుర్తి మండల మహిళా అధ్యక్షురాలు హైమావతి,వివిధ మండలాల అధ్యక్ష,కార్యదర్శులు,అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



## పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ ని పరామర్శించిన సిద్దిపేట జిల్లా గ్రంధాలయం చైర్మన్ కేడం లింగమూర్తి.

జనసముద్రం న్యూస్ హన్మకొండ మార్చి 7:

హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ ఎల్కతుర్తి మండలంలోని జిలుగుల గ్రామంలో ఇటీవల మరణించినటువంటి పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ తండ్రి తంగళ్ళపల్లి లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన సిద్ధిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా మాజీ కౌన్సిలర్ రవి జిలుగుల గ్రామం మాజీ సర్పంచ్ రావుల రమేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.



## గుడుంబా పట్టివేత:

జన సముద్రం న్యూస్ భీమారం మార్చి 7: భీమారం గ్రామంలో గుడుంబా పట్టుకున్నట్టు భీమారం ఎస్ఐ కే శ్వేత తెలిపారు, భీమారం ఎస్సై కే శ్వేత మాట్లాడుతూ భీమారం గ్రామానికి చెందిన భూక్య వెంకటేష్ అనే వ్యక్తి ప్రభుత్వ నిషేధిత (గుడుంబా) అమ్ముతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు అతని ఇంటి వద్ద తనిఖీ చేయగా ఐదు లీటర్ల గుడుంబా పట్టుకున్నట్టు నిందితుడు భూక్య వెంకటేష్ పై కేసు నమోదు చేసినట్టు, ప్రభుత్వ నిషేధిత గుడుంబా అమ్మిన తయారుచేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి అన్నారు

## మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి. 07)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధి మాధవ రెడ్డి బ్రిడ్జి సమీపంలోని దివంగత ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి స్తూపం వద్ద శుక్రవారం రోజున వారి కుటుంబసభ్యులు మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి,తనయుడు యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి ఆయన స్తూపం వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. 25 సంవత్సరాల క్రితం నక్సలైట్ తూటాలకు బలైన మాజీ మంత్రి మాధవరెడ్డి.ఈ కార్యక్రమంలో బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,బీబీనగర్ మండలం మాజీ ఎంపీపీ కాటేపల్లి గోపాల్ రెడ్డి,నాయకులు బొక్క మోహన్ రెడ్డి,మెట్టు మోహన్ రెడ్డి,మహేష్ గౌడ్,మాధవ రెడ్డి అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.



## సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం

జనసముద్రం రామకృష్ణపూర్

రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సైబర్ అవర్నెస్ కార్యక్రమం నిర్వహించిన రామకృష్ణాపూర్ పోలీసులు.కార్యక్రమం లో భాగంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో కార్యక్రమం నిర్వహించి,హాస్టల్ లో ఉన్న విద్యార్థినులకు సైబర్ నేరగాళ్ళు పాల్పడుతున్న నేరాల కోసం,వాటి వలన బ్యాంకు ఖాతాలలో నుండి ప్రజలు ఏవిదంగా డబ్బులు కోల్పోతున్నారో అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ ఐ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలలో ఆన్లైన్ సైబర్ ఫ్రాడ్ అనేది ఒకటని,సైబర్ నేరగాళ్ళు మోసాలలో రకాలు వివరిస్తూ ఇలా అన్నారు మీరు బహుమతులు గెలుచుకున్నారని, లేదా మీకు లోన్ వచ్చిందని దానికోస%శీ% ఓటీపీ నెంబర్ చెప్పాలని,వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా లక్షల్లో డబ్బులు సంపాదించుకోవచ్చని అన్నోన్ లింక్స్ పంపించి,లేదా మీ ఈ మెయిల్ ఐడి అడిగి, లోన్ అప్ పేరిట సైబర్ నేరగాళ్ళు మిమ్మల్ని వేదిస్తారని,ఆలా జరిగితే వెంటనే (1930 సైబర్ హెల్ప్ లైన్) కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెండవ ఎస్సై లలిత,ఏ.ఎస్.ఐ వెంకన్న,కానిస్టేబుల్ బాలకృష్ణ,స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.




## బెల్ట్ షాపుల నిర్మూలనకై నడుం బిగించిన యువత

**-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అచ్చయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆప్కారి శాఖ అధికారికి వినతి పత్రం అందజేత**

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 07)


జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో బెల్ట్ షాపుల నిర్మూలనకై నడుం బిగించిన యువత స్పందనకు నేను సైతం అంటూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్ ఆధ్వర్యంలో వెంకిర్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే నరసింహ ముదిరాజ్ సమక్షంలో ఇటికాల నవీన్ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆప్కారి శాఖ అధికారికి వెంకిర్యాల గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెరుకు బాలరాజు గౌడ్,మారబోయిన భాస్కర్,అరె భాస్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి డిసిపిగా అక్షాంశ్ యాదవ్



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 07)

జనసముద్రం న్యూస్ రాచకొండ కమిషనరేట్ పరిధిలోని భువనగిరి జోన్ డిసిపిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాజేష్ చంద్ర కామారెడ్డి ఎస్పీగా బదిలీ అయ్యారు.శుక్రవారం రోజున ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది.హైదరాబాద్ కమిషనర్ పరిధిలోని సెంట్రల్ జోన్ డీసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న అక్షాంశ్ యాదవ్ ను భువనగిరి డిసిపిగా బదిలీ చేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




## మహిళల విజయాలకు గుర్తుగా మహిళా దినోత్సవం - కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్

చొప్పదండి(జనసముద్రం న్యూస్): మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయినిలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అంతేకాకుండా, మహిళా ఉపాధ్యాయినిలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా, పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను గుర్తించడానికి, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారని అన్నారు, నేడు పురుషులతో సమానంగా మహిళలు ఉద్యోగాల్లో సామాజిక సేవలో వివిధ రంగాల్లో రాణిస్తు, అంతరిక్షంలో కూడా తాను సైతం అంటూ పోటీ పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ మౌలిక సదుపాయాల కోసం 4,66,94,238 కోట్లు మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వం

## వనపర్తి ఎమ్మెల్యే తుడిమేఘ రెడ్డి

## ప్రొసీడింగ్స్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





తెలంగాణ పత్రిక ప్రతినిధి: మార్చి 07 వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మహర్దశ చేకూరినట్లు వనపర్తి శాసనసభ్యులు సభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రభుత్వ ధనాన్ని వృధా చేసిందే తప్ప నిరుపేదలకు కేటాయించిన ఇండ్ల నాణ్యతలో మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. నిరుపేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో, విద్యుద్దీకరణ, తాగునీటి సమస్య, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నివేదించిన అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి వనపర్తి నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన 909 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను 4,66,94,283కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు, ఖిల్లా ఘణపురం మండలంలోని, గార్లబండ తండా కు చెందిన 20 డబల్ బెడ్ రూమ్ లకు, కర్నే తండా షాపూర్ కు చెందిన 5 డబల్ బెడ్ రూమ్ లకు, కోతులకుంట తండాకు చెందిన 24 డబల్ బెడ్ రూమ్ లకు, మామిడిమాడ గ్రామానికి చెందిన 40 డబల్ బెడ్ రూములకు, ముందరితండాకు చెందిన 15 డబుల్ బెడ్ రూమ్ లకు, సల్కేలాపురం గ్రామానికి చెందిన 50 డబుల్ బెడ్ రూమ్ లకు, తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన 20 డబల్ బెడ్ రూమ్ లకు, పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన 100 డబుల్ బెడ్ రూమ్ లకు, పెబ్బేరు కు చెందిన 24 డబల్ బెడ్ రూమ్ లకు, పెద్దమందడి మండలం బుగ్గ పల్లి తండా కు చెందిన 17 డబల్ బెడ్ రూమ్ లకు, వనపర్తి పీర్లగుట్టకు చెందిన 144 డబల్ బెడ్ రూమ్ లకు, పీర్లగుట్టకు చెందిన 150 డబుల్ బెడ్ రూమ్ లకు, వనపర్తి రాజపేటకు చెందిన 96 డబల్ బెడ్ రూమ్ లకు వనపర్తి మండలం చిట్యాల కు చెందిన 294 డబులు బెడ్ రూమ్ లకు, నిధులు మంజూరయ్యాయని ఇందుకు సంబంధించిన పనులను వెంటనే చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అడిగిన వెంటనే స్పందిస్తూ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం , నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చి 7ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో గల చింతలపూడి మండలం , నామవరం గ్రామములో నాటు సారాయి వల్ల జరిగే అనర్ధాలు గురించి గ్రామ సర్పంచి మరియు ఎంపీటీసీ ల సమక్షంలో విశ్లేషం గా గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి , నాటు సారాయి తయారీ , కలిగి ఉండుట , విక్రయించుట, రవాణా చేయుట, డ్రగ్స్, గాంజా మొదలగునవి అన్నియు, నేరములు అని తెలుపుతూ , అటు వంటి నేరములు చేయువారు ఎవరైనా గ్రామములో ఉంటే వారి వివరములను వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు గాని, స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి సెల్ నెంబర్ 9440902428 గాని తెలిపినచో సమాచారము ఇచ్చిన వారి పేరు,వివరాలు గోప్యంగా ఉంచి , వెంటనే సదరు గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించి ,వారి పై కేసులు నమోదు చేయబడును! మరియు అందరి గ్రామ ప్రజలచే నవోదయ 2.0 కార్యక్రమము లో సాధనకై పాటుపడి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించడం అయినదిఅలాగే చింతలపూడి మండలం నామవరం గ్రామంలో ఏలూరు ఎక్సైజ్ సి . ఐ మరియు చింతలపూడి ఎక్సైజ్ సిఐ తో కలిసి ఉమ్మడిగా దాడులు నిర్వహించగా , నాటు సారా తయారీకి ఉపయోగించు 300 లీటర్ల పులిసిన బెల్లపువూట ను మరియు ఐదు లీటర్ల నాటుసారా యిని స్వాధీనం చేసుకుని సదరు కేసుకు సంబంధించిన నామవరం గ్రామమునకు చెందిన బోడా రాములు అను వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనది! ఈ దాడులు లో ఏలూరు ఎక్సైజ్ సిఐ గారు అయినా జి, ఎస్, కె ధనరాజు, స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్, ఏలూరు ఎక్సైజ్ ఎస్సై గౌరీ శంకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, మార్చి 07:

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందినట్లు కొయ్యలగూడెం ఎస్సై వి చంద్రశేఖర్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గున్నేపల్లి నాగమణి ఆమె ఇంటి సమీపంలో పోలవరం రోడ్ లోని రోడ్డును దాటుతుండగా కన్నాపురం వైపు నుంచి వేగంగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొనడంతో మహిళలకు బలమైన గాయం అయిందని ఆమెను కుటుంబ సభ్యులు రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు అప్పటికే మరణించినట్లుగా తెలిపారని ఆయన అన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.



## అగ్నిప్రమాదానికి గురైన పామాయిల్ తోటను పరిశీలించినఎమ్మెల్యే చిర్రి బాలరాజు..

### అటవీ ప్రాంతంలో కార్చిచ్చు తో

### సమీపంలోని ఆయిల్ పామ్ తోట దగ్ధం

జనసముద్రం న్యూస్ మార్చి 7....

జీలుగుమిల్లి మండలంలోని ములగలంపల్లి సెక్షన్ పరిధిలోని పి .అంకంపాలెం అటవీ ప్రాంతంలో గురువారం కార్చిచ్చు రేగింది. ఫారెస్ట్ అడవితోపాటు పక్కన ఉన్న పామాయిల్ తోట పాకలగూడెం, కామయ్య పాలెం, రాచన్నగూడెం గ్రామాల మధ్య ఉన్న సుమారు 20 ఎకరా ల్లోని వెదురు, మారుజాతి తదితర అటవీ మొక్కలు అగ్నికి ఆహుత య్యాయి. ఈ ఘటనలో అటవీ ప్రాంతానికి సమీపంలోని పాకలగూడెంనికి చెందిన సర్పంచి సరియం రాజుకు చెందిన ఆరు ఎకరాల పామాయిల్ తోట కూడా పూర్తిగా దగ్ధమైంది. ఒక్కసారిగా మంటలు చెలరేగ డంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం పర్యటించారు. అగ్ని ప్రమాదానికి గురైన పామాయిల్ తోటను పరిశీలించి బాధితులను పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి కారణాలు అడిగితెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వేసవి కాలం కావడంతో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు కు ఘనంగా సన్మానం

మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మార్చి 7గంగారం మండల కేంద్రములోని జీపీఎస్ రెపల్లేవాడ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉపాధ్యాయురాలు పి.రమాదేవి నీ 108వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తోటి ఉపాధ్యాయులు ముడిగా రాంచందర్. జెజ్జరీ వెంకటేశ్వర్లు.మరియు విద్యార్థుల సమక్షంలో రమాదేవి కి శాలువా కప్పి దండ వేసి పూల బోక్కే అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ మహిళలు ఎన్నో పోరాటాల ఫలితంగా ఐక్య రాజ్య సమితి 1917మార్చి 8 న మహిళా దినోత్సవం ప్రకటించింది అని ప్రపంచ వ్యాప్తంగా మహిళా శ్రామికులను గౌరవించిన రోజు మహిళలకు పని గంటలు తగ్గించి ఓటు హక్కు కావాలని మహిళలపై అణచివేతకు కారణమైన బూర్జువా వర్గ వారసత్వాన్ని పారద్రోలి వేలాది మంది మహిళలను వెలుగెత్తి చాటిన రోజు అని కొపెన్ హెగంలో ప్రముఖ కార్టూనిస్ట్ క్లారా జెట్కెన్ మార్చి 8నీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించారని మొదటగా 1911లో జర్మనీ.ఆస్ట్రియా.డెన్మార్క్.లలో జరుపబడిందని.క్రమేపీ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని ఈ సందర్బంగా ప్రపంచ మహిళందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతునట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు




## పెండింగ్ బిల్స్ పై జెఏసి ప్రతినిధులతో డిప్యూటీ సిఎం సమావేశం.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 7 మార్చి

శుక్రవారం (7.03.2025) సాయంత్రం సచివాలయంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలంగాణ ఎంప్లాయిస్ జెఏసి ప్రతినిధులతో సమావేశమయ్యారు. పెండింగ్ బిల్లుల అంశమే ఏకైక ఎజెండాగా మాట్లాడారు. ఇతర అంశాలపై త్వరలోనే క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చేటప్పటికి రూ 5000 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నాయని, తాము గత 15 నెలల్లో రూ 10,000 కోట్లు ఇప్పటివరకు విడుదల చేశామని ఇంకా సుమారు రూ 8,000 కోట్లుకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని,ఏప్రిల్ నుండి వేతనాలతో పాటు సప్లిమెంటరీ తదతర బిల్స్ అన్నింటినీ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నెలాఖరు వరకు పెండింగ్ లో ఉన్న బిల్లులను నెలకు 500 కోట్లు చొప్పున వరుస క్రమంలో విడుదల చేస్తామన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరిస్తే ప్రతినెలా రూ 1000 కోట్ల వరకు కూడా విడుదల చేసే ప్రయత్నం చేస్తామన్నారు. పెండింగ్ డిఏలు మరియు పిఆర్సి తదితర అంశాలపై త్వరలోనే బడ్జెట్ సమావేశాలలోపు క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.





## వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు రావాలని గుంటూరు వడ్డెర లను ఆహ్వానించిన మాచర్ల వడ్డెర కులస్తులు

జనసముద్రంన్యూస్, మార్చి 6, మాచర్ల.16-3-2025 ఆదివారం జరగబోయే వడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంకు రావాలనిగుంటూరు వడ్డెర కులస్తులని ఆహ్వానించటం జరిగింది. ఆహ్వానించిన వారిలోమాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,చల్లా పిచ్చయ్య, కొమెర ఆనంతరాములు మాచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి,కొమెర శివ,మంజుల అంజి ఉన్నారు.



## అరుణ్ కుమార్ అలేఖ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం

### అనంతరం రాగంపేట వొడ్నాల రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేలు ఆర్థిక సహాయం అందించారు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):మండలంలోని చిట్యాలపల్లి, భూపాలపట్నం గ్రామాలకు చెందిన కొండపర్తి అరుణ్ కుమార్, నాంపెల్లి అలేఖ్యలు రెండు రోజుల క్రితం కరీంనగర్ పట్టణంలో ఆత్మహత్య చేసుకోగా కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల చొప్పదండిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాగంపేట వాసి వొడ్నాల రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం అందించాలి


### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్

జన సముద్రం న్యూస్ జైపూర్ మార్చి 7 చెన్నూరు నియోజకవర్గం లోని జైపూర్ మండలం రామారావు పేట గ్రామపంచాయతీ గుత్తదారుపల్లె ఓపెన్ కాస్ట్ నిర్వాసితులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదనీ సిపిఐ రాష్ట్ర సమితి నాయకుడు రెగుంట చంద్ర శేఖర్ అన్నారు.ఈ సంధర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ లో వ్యవసాయ భూములు ఇండ్లు కోల్పోయిన వారిని అప్పటి ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఎన్నిసార్లు ఆఫీసులో చుట్టూ తిరిగిన పట్టించుకోకుండా కాలయాపన చేసిందనీ, ఆర్.సి నెం.బి/162/2015, 2015 సంవత్సరంలో అప్పటి తాసిల్దార్ ,ఆర్డీవో ఎంక్వయిరీ చేసిన లిస్టు, ఆర్ సి నేం. బి/397/2017 , 2017అప్పటి తహసీల్దార్, ఆర్డిఓ ఎంక్వరీ చేసిన ఇప్పటి దాకా నష్ట పరిహారం అందలేదనీ,అంతే కాకుండా నష్టపరిహారం చెల్లించకుండానే ఇండ్లను కులగొట్టినారు. నిర్వాసితులను బెదిరిస్తూ తాత్కాలికంగా సింగరేణి క్వార్టర్స్ కేటాయిస్తూ దళితులైన అందర్నీ బెదిరిస్తూ ఇండ్లు ఖాళీ చేపిస్తున్నారన్నారు.కాబట్టీ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, సింగరేణి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చెన్నూర్ ఎంఎల్ఏ వివేక్ వేంకట స్వామిని,జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ ని కలిసి సమస్యపట్ల వివరించి మెమోరాండం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముడిమడుగుల రాజేందర్, కొండ రామకృష్ణ, జూమ్మిడి కిష్టయ్య, సల్లూరి విజయలక్ష్మి, కోట పోచమ్,జాడీ లక్మి, కోట మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, మార్చి 07బీ

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల, బయ్యనగూడెం గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు కొయ్యలగూడెం ఎస్ఐ వి.చంద్రశేఖర్ తెలిపారు మండలంలోని బయ్యనగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని తమకు రాబడిన ముందస్తు సమాచారం మేరకు తన సిబ్బందితో దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 8950 రూపాయలు నగదు మరియు ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు వీరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ సిబ్బంది పాల్గొన్నారు.



## దత్తత గ్రామమైన పామర్రు మండలంలో కొమరవోలులో పర్యటించిన ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి

జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి. మార్చి.07. గ్రామ పొలిమేరలో స్వాగతం పలికిన పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఏపీ ఎస్డబ్ల్యూసి చైర్మన్ రావి... కూటమినేతలు. స్వర్గీయ ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు నివాళులర్పించిన భువనేశ్వరి. పూల వర్షం కురిపిస్తూ ఆత్మీయ స్వాగతం పలికిన గ్రామస్తులు. కొమరవోలు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి... మొక్కులు చెల్లించుకున్న భువనేశ్వరి. ప్రజలతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న నారా భువనేశ్వరి.



## జిల్లా డిఎస్ఓ ని సన్మానించిన భాజపా నాయకులు:జయరాం

కదిరి,జన సముద్రం న్యూస్,మార్చి 07:-

శుక్రవారం ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మ మర్రిమాను మహా వృక్షాన్ని మరియు అక్కడ కొలువు దీరిన శ్రీ తిమ్మమాంబ,బాల వీరయ్య స్వామి వారి ప్రత్యేక దర్శన నిమిత్తం విచ్చేసిన శ్రీ సత్య సాయి జిల్లా పౌర సరాపర జిల్లా అధికారి (డీ ఎస్ ఓ ) వంశీ కృష్ణ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం జరిగింది.వీరికి భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు కన్వీనర్ జయరాములు మర్యాద పూర్వకంగా కలసి శాలువ తో సన్మానించడం జరిగింది.అదే విధంగా స్థానిక సర్పంచ్ విష్ణు మూర్తి,ఆలయ కమిటీ సభ్యులు వెంకట నారాయణ,డీలర్ లక్ష్మీనారాయణ రెడ్డి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.గైడు మనోహర్,అమ్మ వారి చరిత్రను వివరించారు.

## రాష్ట్ర ఇన్స్పైర్ అవార్డు కు సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి ఎంపిక

### విద్యాసంస్థల అధినేత ఐ రాజ్ కుమార్ వెల్లడి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, మార్చి 07బీ

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ నుండి అందించే రాష్ట్ర ఇన్స్పైర్ అవార్డు పథకానికి కొయ్యలగూడెం గ్రామానికి చెందిన సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న గంట వెంకట సత్య నరసింహ కిషోర్ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల అధినేత ఐ రాజ్ కుమార్ ప్రిన్సిపాల్ ఆనంద్ కుమార్ తెలియజేశారు తమ పాఠశాల నుంచి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి అవార్డుకు ఎంపిక కావడం ఎంతో ఆనందదాయకమని ప్రిన్సిపాల్ ఆనంద్ అన్నారు.




## దెందులూరు నియోజకవర్గం లో కష్టపడిన ప్రతి జనసేన పార్టీ కార్యకర్తకు జనసేన పార్టీ అండగా ఉంటుంది పిఠాపురం లో ఈనెల 14వ తేదీన జరుగబోయే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

### " పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త రెడ్డి అప్పలనాయుడు గారి చేతుల మీదుగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ విడుదల

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చి 7

దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయ ఆత్మీయ సమావేశం ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి, దెందులూరు నియోజకవర్గ సమన్వయకర్త డా.ఘంటసాల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల జనసేన సమన్వయకర్త రెడ్డి అప్పలనాయుడు, జనసేన సీనియర్ నాయకులు నారాశేషు, మాజీ డిప్యూటీ మేయర్ సిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ హాజరై పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పిఠాపురంలోని చిత్రాడలో మార్చి 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## ఒకే ఒక సెల్ ఫోన్ మహిళల జీవితాలను మారుస్తుంది..

### జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 07:- నిత్యజీవితంలో సెల్ఫోన్ మహిళల జీవితాలపై విపరీతమైన ప్రభావం చూపుతుందని జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ అన్నారు.మహిళా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో షార్ట్ ఫిలిం ద్వారా, సెల్ఫోన్ వాడకం,సైబర్ నేరాలు, వాట్సాప్, వంటి వాటిపై జరిగే అనార్థాలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా, విద్యార్థులకు వివరించారు .ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఇంటా బయట అనేక సవాళ్లు ఎదు ర్కొంటున్న బాలికలకు,మహిళలకు, రోజు వారి పనులతో చాలా ఒత్తిడికి గురవుతుంటారని, సామాజిక మాధ్యమాలలో అపరిచిత వ్యక్తుల పరిచయాలు మహిళల జీవితాలను అందాకారం లోకి నెట్టుతాయన్నారు.15 నుంచి 30 సంవత్సరాల లోపు ఎంతో విలువైన బాగా కష్టపడి ఉన్నతమైన జీవితానికి బాటలు వేసు కోవాలన్నారు. బాలికలు సెల్ ఫోన్ ను ఉపయోగించడంలో జాగ్రత్తలు తీసుకోవాలని,మంచి కోసం తప్ప ఇతర దేనికి సెల్ఫోన్ వాడరాదు అన్నారు.తియ్యగా మాట్లాడుతూ ప్రలోభాలకు గురి చేసే ఫేస్బుక్ పరిచయాల పట్ల అత్యంత జాగ్రత్తగా మెలగాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో,డీఎస్పీలు విజయకుమార్, ఆదినారాయణ, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్,ఐటి కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోండి

**బుక్కపట్నం లో అర్ధాంతరంగా ఆగిపోయిన మహత్మాగాంధీ జ్యోతిరావు పూలే బీసీ బాలికల సంక్షేమ వసతి కేంద్రాన్ని త్వరగా పూర్తి చేయండి.**

**సత్యసాయి జిల్లా కేంద్రంలో మెగాడీఎస్సీ కి శిక్షణ పొందే బీసీ అభ్యర్థులకు ప్రత్యేకంగా ఉచిత శిక్షణ ఏమైనా కల్పిస్తున్నారా**

**అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**



పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, మార్చి 07:-పుట్టపర్తి నియోజకవర్గం లో ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు చాలా చోట్ల మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి వారిని ఆదుకోవాల్సిన అవసరం పై ఎంతైనా ఉందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ బీసీ వసతి గృహాల్లో నెలకొన్న మౌలిక వసతుల కల్పన పై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో హాస్టల్స్ ఉన్నాయి.ఇందులో అయిదు హాస్టళ్లకు ప్రభుత్వ భవనాలు లేవన్నారు.అందులో ఏడు హాస్టల్స్ కు ప్రహరీ గోడలు లేవని 12 హాస్టల్స్ లో విద్యార్థులకు ఆరో ప్లాంట్స్ లేవని మరికొన్ని దేశ హాస్టల్స్ మరుగుదొడ్డి సమస్య విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని వీటికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా సంబంధిత మంత్రి సవితాను కోరారు.అదేవిధంగా నియోజకవర్గంలోని బుక్కపట్నం మండల కేంద్రంలో గత వైసిపి హాయంలో నాడు నేడు ద్వారా కోటి 70 లక్షల రూపాయలతో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల వసతి నూతన భవన నిర్మాణం చేపట్టారని కేవలం 70 లక్షలు మాత్రమే నిధులు విడుదల చేయడంతో మిగతా పనులు పూర్తి కాక బాలికల వసతి గృహం అర్ధాంతరంగా ఆగిపోయిందని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.కనీసం ఆ బాలికల వసతి గృహం పూర్తి చేయాలంటే ప్రస్తుతం రూ.3కోట్లు అవసరం అవుతాయని,వేంటనే అదనంగా ఈ 3కోట్లు నిధులు కేటాయించి ఆ భవనాన్ని పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితాను కోరారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చిందని అందులో భాగంగా బీసీ శాఖ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా కేంద్రంలో బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇప్పించే ఏర్పాటు ప్రభుత్వం ద్వారా ఏమైనా చేశారా ?ఎంత మందికి ఈ అవకాశం కల్పించారో తెలపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి సవితాను కోరారు.బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పందిస్తూ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు అన్ని బీసీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.బుక్కపట్నం బీసీ వెల్ఫేర్ బాలికల వసతి గృహ నిర్మాణ పనులు త్వరగా నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 24 జిల్లాల్లో మెగా డీఎస్సీ కోసం శిక్షణ పొందే బీసీ అభ్యర్థులకు ప్రభుత్వం ద్వారా శిక్షణ తప్పకుండా ఇప్పిస్తామని సభ ద్వారా మంత్రి సవితా వెల్లడించారు.

## పి -4 సర్వేను విజయవంతంగా నిర్వహించండి

## పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం జిల్లాలో 8వ తేదీ నుంచి పి-4 సర్వే..

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చి 7ఏలూరు జిల్లా లో ఈనెల 8నుంచి చేపట్టే పి-4 సర్వేను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో పి-4 సర్వే, ఎంఎస్ఎంఇ సర్వే, వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వేపై ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, మండల సచివాలయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి-4 సర్వే నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్(పి-4) సర్వే కు కార్యాచరణ రూపొందించిందన్నారు. జిల్లాలో ఈనెల 8వ తేదీ నుండి గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే నిర్వహించి ఈనెల 16వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు. అనంతరం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఈరోజు ఇక్కడ అందించిన శిక్షణ కార్యక్రమ వివరాలను ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు తమ పరిధిలోని గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చేపడుతున్న కార్యక్రమాలకు అధనంగా సామాజికంగా, ఆర్థికంగా ఉన్నతస్థాయిలో ఉన్న కుటుంబాలు తమ సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా పి-4 విధానం ముఖ్య ఉద్యేశమని వివరించారు. పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్ట్ రూపకల్పనకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు. ప్రస్తుతం కుటుంబాలు అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఏలాంటి ప్రభావం చూపబోదన్నారు.




సర్వేద్వారా సేకరించిన డేటా ఆధారంగా కుటుంబ అవసరాలకు అనుగుణంగా సమర్ధవంతమైన ప్రణాళికలు రూపొందించవచ్చున్నారు. యాప్ లో పొందుపర్చిన 27 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించాల్సివుంటుందన్నారు. ఆయా కుటుంబాలకు ఏమైనా అపోహలు ఉంటే వాటిని తొలగించి సర్వేను ఈనెల 16వ తేదీ నాటికి విజయవంతంగా పూర్తిచేయాలన్నారు. ఎంఎస్ఎంఇ సర్వేను రానున్న 24 గంటల్లో ముగింపుచేయాలన్నారు. ఇప్పటికే 84 శాతం పూర్తిచేశారని, మిగిలిన దానిని వెంటనే పూర్తిచేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ హెూమ్ కు సంబంధించిన వివరాలను వెంటనే సేకరించాలని ఆదేశించారు. సచివాలయాల పరిధిలో నిర్ధేశించిన పలు అంశాల్లో ఉత్తమ ప్రగతి కనబర్చిన ఎంపిడివోలను ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, సిపివో వాసుదేవరావు పి-4 సర్వే నిర్వహణ తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు ఉధ్యాన శాఖ డిడి ఎస్. రామ్మోహన్, డిసివో శ్రీనివాస్, డిఎస్ఓ వై. ప్రతాప్ రెడ్డి, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాశ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చి 7 ఏలూరు టౌన్తమ సమస్యలు పరిష్కరించాలంటూ పలువురు ప్రజలు శుక్రవారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతిఒక్కర్నీ ఆప్యాయంగా పలకరించిన ఆయన, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు. ఇదేక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా సత్వర చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా ఒకపక్క అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తూనే. ఇంకోపక్క ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా సత్వర చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 3డివిజన్ టిడిపి ఇన్చార్జ్ చాలా బాలాజీ టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, మాజీ కౌన్సిలర్ చిరంజీవి, నాయకులు త్రిపర్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## చింతలపూడిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత సెల్ వైస్-ప్రిన్సిపాల్ న .జ్ .క . నరేంద్ర కుమార్ అధ్యక్షతన అధ్యాపకులు మరియు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చి 7ఈ వేడుకల్లో భాగంగా, సీనియర్-మోస్ట్ ఫ్యాకల్టీ సభ్యురాలు కె. రత్న కుమారిను, ఆమె కళాశాలకు చేసిన అంకితభావంతో కూడిన సేవలకు గుర్తింపుగా సత్కరించారు. స్ఫూర్తిదాయకమైన మహిళా వ్యక్తుల గురించి అవగాహన పెంచడానికి "ఐడెంటిఫై తెలుసు ఫేమస్ ఇండియన్ విమెన్ అనే ఇంటరాక్టివ్ క్విజ్ నిర్వహించబడింది. విద్యార్థులు చురుకుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వెక్ కోఆర్డినేటర్ డి. విన్నీ తేజ మహిళా సాధికారత ప్రాముఖ్యతను, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. లెఫ్టినెంట్ జి. జీవన మౌనిక లింగ సమానత్వం మరియు స్వావలంబనం గురించి మాట్లాడారు. వి. మదన్ మోహన్, డాక్టర్ ఎ. వెంకటేశ్వరరావు, టి. మహా లక్ష్మి, వి. కవిత తదితర అధ్యాపక సభ్యులు మహిళా సాధికారతపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 10-03-25 నుండి టైలరింగ్ శిక్షణ, శిక్షణ పూర్తి చేసిన వారికిఉచిత టైలరింగ్ కుట్టు మిషన్లు వితరణ

### - మహిళా శక్తి చైర్మన్: అరుణా రెడ్డి



ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ మార్చి 07 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె బస్సు స్టాప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ సచివాలయం ప్రభుత్వ రైతు భరోసా కేంద్రం, ప్రభుత్వం పశు వైద్యశాల ప్రభుత్వ బి.ఎస్.ఎన్.ఎల్ కేంద్రం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం నందు మహిళా టైలరింగ్ శిక్షణ కొరకు అర్హులైన వారు నమోదు చేసుకొను గొప్ప అవకాశం కలదని అలాగే ఉచిత టైలరింగ్ మిషన్ల కొరకు నమోదు చేసుకొను గొప్ప అవకాశం కలదని మహిళా దినోత్సవం సందర్భంగా పేద మహిళలకు 08-03-25 న ఉచిత టైలరింగ్ కుట్టు మిషన్లు వితరణ జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి సమాచారం మేరకు జీవనజ్యోతి ఆనంద నిలయం గౌరవాధ్యక్షులు మరియు మహిళా శక్తి ఫౌండేషన్ చైర్మన్ ఏదల్లా. అరుణా రెడ్డి, వర్కింగ్ మేనేజర్ రఘు, మహిళా వర్కింగ్ మేనేజర్ సిద్ధమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 7382868619, 9030068619, 8501005384, 9703105755, 7386101853.




## ప్రమాదంలో గాయపడిన టిడిపి కార్యకర్తలను పరామర్శించిన మండిపల్లి

రామాపురం జనసముద్రం న్యూస్ మార్చ్ 7

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం శుద్ధ మల్లగ్రామం ఓబుల్ రెడ్డి గారి పల్లె వాస్తవ్యులు వైరింగ్ పని చేసుకుని ఇంటికి వస్తూ ప్రమాదం జరిగిన గాయాల బారినబడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న %జ%. శ్రీనివాసులు.మరియు సుబ్బరాయుడు ఇరువురిని ఈరోజు మన రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పరామర్శించడం జరిగినది మరియు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బొమ్మిశెట్టి కిరణ్ కుమార్ ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో. ఆగ్రో వెంకట్రామిరెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి. టిడిపి మండల అధ్యక్షుడు మద్దిరేవుల రవి కుమార్ రెడ్డి. ఎస్ భాస్కర్ రెడ్డి. ఎస్ ప్రసాద్ రెడ్డి. మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉత్సవాలకు ముస్తాబవుతున్న సరమ్మ పేరంటాల తిరునాళ్లు





లింగపాలెం,జనసముద్రం న్యూస్ మార్చి 07 కోరిన కోర్కెలు తీర్చే దేవతగా శ్రీ సరమ్మ పేరంటాళ్ల అమ్మ వారీగా పిలవబడుతుందని లింగపాలెం ఆలయ కమిటీ నిర్వాహకులు చిలుక బత్తుల శ్రీనివాసరావు, తాతిన రాధాకృష్ణ, భీమిరెడ్డి ప్రభాకరరెడ్డి, అంగడాల రేవంత్, తాళం కొండలరావు తెలిపారు. ఈనెల మార్చి 8వ తేదీ నుండి 21 వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని అన్నారు. మార్చి 8 వ తేదీ శనివారం రాత్రి 7 గంటల నుండి 12 వ తేదీ శుక్రవారం వరకు డప్పులు డాన్సులతో విచిత్ర వేషములతో మేళతాళములతో కోలాటములతో రంగ రంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. 12 వ తేదీ బుధవారం రాత్రి 7 గంటలకు మామిడి శెట్టి గిరిబాబు నాయుడు బృందం చే భజన కార్యక్రమం, మార్చి 13వ తేదీ గురువారం ఉదయం శ్రీ లలిత సహస్రనామ పారాయణం, మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారి అగ్నిగుండ ప్రవేశము, రాత్రి 7 గంటలకు ముత్యాలమ్మ అమ్మవారి పూజా కార్యక్రమం, రాత్రి గంటలకు డాన్స్ అండ్ ఈవెంట్స్ సత్తుపల్లి వారిచే, మార్చి 14 వ తేదీ ఉదయం అమ్మవారి పూజా కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు శ్రీ లక్ష్మీ అమ్మవారి కుంకుమ పూజా కార్యక్రమం, రాత్రి 7 గంటలకు గండ దీపములు ప్రాణాచారములు మొక్కుబడులు తీర్చుకొనుట, రాత్రి 9 గంటలకు సినీ మ్యూజికల్ నైట్, మార్చి 15 వ తేదీ శనివారం ఉదయం 8 గంటలకు సుందరకాండ పారాయణం, రాత్రి 9 గంటలకు డ్యాన్స్ బేబీ డ్యాన్స్, మార్చి 16 వ తేదీ ఆదివారం 8 గంటలకు భజన కార్యక్రమం, రాత్రి 9 గంటలకు రామాంజనేయ యుద్ధం,మార్చి 17 వ తేదీ సోమవారం అమ్మవారి పూజా కార్యక్రమం, రాత్రి 9 గంటలకు రాజమండ్రి వారి డాన్స్ బేబీ డాన్స్, మార్చి 18 వ తేదీ మంగళవారం ఉదయం అమ్మవారి పూజా కార్యక్రమం, రాత్రి 7 గంటలకు ఇంద్రజాల ప్రదర్శన, రాత్రి 9 గంటలకు సత్య హరిశ్చంద్ర నాటకం, మార్చి 19వ తేదీ బుధవారం ఉదయం అమ్మవారి పూజా కార్యక్రమం, రాత్రి 9 గంటలకు బుల్లెట్ భాస్కర్ జబర్దస్త్ కార్యక్రమం, మార్చి 20వ తేదీ గురువారం ఉదయం అమ్మవారి పూజా కార్యక్రమం, రాత్రి 9 గంటలకు మోహన్ ఆర్కెస్ట్రా వారిచే సినీ మ్యూజికల్ నైట్ , మార్చి 21 వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించబడునని ఆలయ కమిటీ నిర్వాహకులు మీడియాకు తెలిపారు.

# మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం.

### జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 7:-జిల్లా ప్రభుత్వ యంత్రాంగంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మహిళ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికికై తన వంతుగా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలిపారు. శుక్రవారం ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను కలిసి మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని దీనికై ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో " షీ " బాక్స్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ కలెక్టరేట్ లోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ( ఎ.ఓ.) విభాగం వద్ద ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న "షి "బాక్స్ ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపా రు.ఈ సందర్భంగా షి బాక్స్ ఏర్పాటుకు సహకరించిన కలెక్టర్ కు జిల్లా జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జేఏసీ నాయకులు మైనుద్దీన్ తదితరులు మాట్లాడుతూ ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, మహిళా విభాగం రాష్ట్ర చైర్పర్సన్ లక్ష్మీ,ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో మహిళ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే క్రమంలో ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో "షి" బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. దీని ముఖ్య ఉద్దేశం మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫిర్యాదులను "షి" బాక్స్ ద్వారా విన్నవించుకొనుటకు అవకాశం ఉంటుందన్నారు.తద్వారా ఆయా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగినీల సమస్యలను పరిశీలించి ఆయా శాఖలు సత్వర సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకొని మహిళా ఉద్యోగులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ముఖ్యంగా సదరు ఫిర్యాదుదారు రాలి యొక్క వివరాలు గోప్యంగా ఉండేందుకు వీలుంటుందని అందువల్ల అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.శ్రీమతి ఎం.విజయ భారతి,ఏ పి జె ఏ సీ అమరావతి మహిళా ఛైర్పర్సన్ స్.హ్.ఎం.మైనుద్దీన్,జి.వై.పపి రావు,జనరల్ సెక్రటరీ మధు నాయక్ ,ఏ పి ఆర్ స్ పి జిల్లా అధ్యక్షులు గీతాంజలి, సెక్రటరీ సుభాషిణి,డివిషనల్ సెక్రటరీ , రమాదేవి,జనరల్ సెక్రటరీ, ప్రభావతి,కో ఛైర్పర్సన్, రమాదేవి,కమ్యూనిటీ ఆర్గ నైజర్ మెప్మా ,రుక్మిణి,ఆర్ టీ సీ కండక్టర్ అమీనా బాను,ఏ పి ఎస్ ఆర్ టీ సీ పుట్టపర్తి తదితరులు హాజరైనారు.




# రాష్ట్ర రాజకీయాలకు పవన్ కళ్యాణ్ ఒక దిక్సూచి: కిలారి రోశయ్య.

జనసముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 7.

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో శుక్రవారం రోజు జనసేన పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి, మాచర్ల నియోజకవర్గ జనసైనికులకు దిశా నిర్దేశాన్ని, జనసేన పార్టీ నరసరావుపేట పార్లమెంటు సమన్వయకర్త కిలారి రోశయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బూసా రామాంజనేయులు మాట్లాడుతూ, నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కూడా భారీగా పాల్గొనే విధంగా పనిచేస్తామని అన్నారు.మాచర్ల నియోజకవర్గం లో జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో ఎంతో బలంగా ఉందనీ, గతంలో ఈ నియోజకవర్గంలో ఫ్లెక్సీలు కడితేనే కేసులు పెట్టిన సంస్కృతి నెలకొంది అని, ఈ రాష్ట్ర రాజకీయాలకు పవన్ కళ్యాణ్ ఒక దిక్సూచి, పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలు,నడవడిక రాష్ట్ర రాజకీయాలకు ఆదర్శం ఆయన, ఏదైతే చెప్పాడో అది చేసి చూపిస్తున్నాడని అన్నారు.పవన్ కళ్యాణ్ ను ఈ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదు, అహంకారం ఏమాత్రం తగ్గలేదని మరోసారి నిరూపించుకున్నారని అన్నారు.రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి ని గౌరవించలేని మనిషి, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేశాడంటే, రాష్ట్ర ప్రజలకు చాలా అవమానకరంగా ఉందని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో వైసిపి పాలనలో ఎన్నో దూషణలకు అరాచకాలకు పాల్పడింది. మాలాంటి వారు ఆ పార్టీలో ఉన్నా కూడా నోరు మెదపలేని పరిస్థితి నెలకొంది .ఆ పార్టీలో విష సంస్కృతి నెలకొంది, పార్టీలో కొద్ది మంది మాత్రమే లబ్ధి పొందుతారు.మాలాంటి వారిని నోరు మెదప నీయరు, అందుకోసమే ఆ పార్టీ వీడి, జనసేనలోకి చేరానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ నాయకులు పులిహోరి, జనసైనికులు, వీర మహిళలు, మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.






# వాల్మీకిపురం నూతన బోరును ప్రారంభించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



రామాపురం జనసముద్రం న్యూస్ మార్చి 7అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం వాల్మీకిపురం నందు నూతనంగా వేసిన బోరు కు ఈరోజు పైపులు మోటారు అమర్చి ప్రారంభించడం జరిగినది రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు, సమక్షంలో కేక్ కట్ చేసి బోరు మోటర్ ను ప్రారంభించి ప్రజలకు త్రాగునీటిని అందించడంజరిగినది వాల్మీకిపురం ప్రజలు మంత్రికి మరియు ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది రేవుల రమేష్ రెడ్డి భవనం వెంకట్రామిరెడ్డి ఆగ్రో వెంకట్రాం రెడ్డి చిట్లూరు సురేందర్ రెడ్డి రామాపురం మండల టిడిపి అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ మద్దిరేవుల రవికుమార్ రెడ్డి డేగల వెంకటసుబ్బయ్య .సాయి. సరస్వతి పల్లె అన్నయ్య. కళ్ళు వెంకటరమణ. దండు వెంకటరమణ. పిక్కల వెంకటరమణ. సాకే చంద్రశేఖర్. సెల్ పాయింట్ సుబ్బరాయుడు మరియు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

### మద్దిరేవుల సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ

లక్కిరెడ్డిపల్లి : జనసముద్రం న్యూస్ మార్చి 7 అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం కస్పా ఈడిగపల్లి లో ఈరోజు గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ఆధ్వర్యంలో గ్రామ పరిధిలోని మహిళలతో మహిళా దినోత్సవ వారోత్సవ ముందస్తు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ మహిళలు చదువుతోపాటు, అన్ని రంగాల్లో రాణించాలని, సూచించారు, చాలామంది మహిళలు మగవారితో పాటు అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నరన్నారు. మన దేశ ప్రధాని భేటీ పడవో భేటీ బాచోవో చాలా మంచి కార్యక్రమం పెట్టడం వలన మహిళలకు ఇంకా అన్నిరంగాలల్లో ముందుకు వెళ్ళడానికి దోహదపడుతుందని తెలియజేశారు. డ్వాక్రా సంఘాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రుణాలు అందించడమే కాకుండా ఉపాధిని కూడా కల్పిస్తున్నాడని అన్నారు. ప్రతి మహిళ డ్వాక్రా సంఘం లో సభ్యురాలుగా చేరాలని కోరారు. గ్రామ పంచాయితీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రేపు( మార్చి 8) న ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క మహిళ అక్షరాస్యులు కావాలని అప్పుడే కుటుంబం అభివృద్ధి తొ పాటు పిల్లలు విద్యావంతులు అవుతారని ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. అడ్వకేట్ తుమ్మల వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగినా విద్యార్థినిలు, మహిళలను యువకులు, పురుషులు వేధించిన, బాల్యవివాహాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే కచ్చితంగా హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. మహిళా హక్కులగురించి వారికి వివరించారు. మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళలతో సర్పంచ్ చంద్రమ్మ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు టి. అనసూయమ్మ టి. సుగుణమ్మ అంగన్వాడి వర్కర్ నాగవేణి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.





# హసనాపురం గ్రామంలో పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు,కార్యకర్తలను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ మార్చి 7 రామాపురం మండలం హసనాపురం గ్రామంలో శుక్రవారం పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు,కార్యకర్తలను వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. గ్రామంలోని గొల్లపల్లెలో పప్పిరెడ్డి ఈశ్వర్ రెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. ఈశ్వర్ రెడ్డి నివాసానికి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.అలాగే పప్పిరెడ్డి రామిరెడ్డి సతీమణి మోకాలు కీలు మార్పిడి చేయించుకున్న ఈమెను శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. మెడకు శస్త్ర చికిత్స చేయించుకున్న పప్పిరెడ్డి నాగభూషన్ రెడ్డిని శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.హసనాపురం నకు చెందిన మాజీ డీలర్ మహబూబ్ బాష సోదరుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వేలూరులో చికిత్సపొంది, ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు.వీరిని శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు హసనాపురం గ్రామ రైతులు,ప్రజలతో శ్రీకాంత్ రెడ్డి మమేక మయ్యారు. వర్షాలు లేక కరవు పరిస్థితులు ఏర్పడ్డాయని,బోర్లలో నీళ్లు రాక పంటలు దెబ్బతింటున్నాయని రైతులు శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకుకచ్చారు.వ్యవసాయ ,కూలీ పనులు తగ్గాయని,ఈ ప్రభుత్వంలో రైతు భరోసా పెట్టుబడి నిధులు అందక రైతులము చాలా ఇబ్బందులు పడుచున్నామంటూ శ్రీకాంత్ రెడ్డి ఎదుట రైతన్నలు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లు రాజారెడ్డి, వెంకటేసు, వైఎస్ఆర్ సీపీ నాయకులు చలమారెడ్డి, కొవ్వూరి ఈశ్వర్ రెడ్డి,పప్పిరెడ్డి అమరనాథ రెడ్డి,వసంత ఆంజనేయ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,రవీంద్ర రెడ్డి,ప్రకాష్ రెడ్డి,ఆరీఫుల్లా, అల్లా బక్ష్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మాచవరం మండలం చెన్నయ్యపాలెం గ్రామంలో హ్యాండ్ అఫ్ హొప్ వారి ఉచిత మెగా వైద్య శిబిరం

చెన్నాయిపాలెం:-పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలం చెన్నయ్యపాలెం గ్రామంలో జిసస్ మైసెవియర్ మినిస్ట్రీష్ వారి అదర్యంలో ఈరోజు హ్యాండ్ ఆఫ్ హొప్ వారి మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో 456 మందికి ఉచితంగా ఎటువంటి డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా రక్త పరీక్షలు, బిపి , షుగర్, ఎక్స్-రే, ఇ సి జి, కంటి పరీక్షలు మరియు అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. అని మెడికల్ క్యాంపు టీమ్ లీడర్ జంగా జయరాజు తెలిపారు.ఈ మెడికల్ క్యాంపులో ఎక్సరే మరియు ఈసీజీ, దంత పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు , డా.స్వాతి డా.భారత్, డా. భక్తసింగ్ , డా.మనోజ్ఞ ,డా.సంపత్ మరియు ఆశ్రయం, పారామెడికల్ స్టాఫ్ మరియుల్యాబ్ టెక్నీషియన్స్ కుసుమ,ఫార్మసీ స్వామి, సమూయేలు, నరసింహ,రవి, సొలొమోను మరియు యేసుక్రీస్తు ప్రార్థన మందిరం వారు చెన్నాయి పాలెం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు యువత ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ మరియు నీరు స్కూల్ పిల్లలకు పంపిణీ

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ మార్చ్ 7

లక్కిరెడ్డిపల్లి తెలుగు యువత ఆధ్వర్యంలో మజ్జిగ మరియు చల్లని తాగునీరు పంపిణీ కార్యక్రమం లక్కిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు లక్కిరెడ్డిపల్లె తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య ఆధ్వర్యంలో కొత్తిమీర జీలకర్ర ఉల్లిపాయలు కలిపిన మజ్జిగ మరియు చల్లటి తాగునీరు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మరియు వంట ఏజెన్సీ ఆయాలు ఉపాధ్యాయులు మరియు భవిత సెంటర్ సిబ్బందికి కంపెనీ చేయడం జరిగింది అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మండు వేసవిలో మజ్జిగ మరియు తాగునీటి యొక్క ఆవశ్యకతను గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవగాహన పరచి ప్రతిరోజు విద్యార్థులు ఎండ తాకిడికి వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే కూల్ డ్రింక్స్ కాకుండా ఇలాంటి మజ్జిగ నీరు టెంకాయ నీళ్లు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమము తెలుగు యువత మండల అధ్యక్షుని అధ్యక్షుడు కొలిమి పకీరయ్య ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ టీం చిన్నప్ప ప్రేమ్ కుమార్ నాగరాజు, సాయి తేజ,రవిశంకర్ వంట ఏజెన్సీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు